జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | గురువారం 12 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :297 | పేజీలు : 12 | వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

WANTED

గత 15 పంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏజెన్సీ/కరస్పాండెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం శుక్లపక్ష: శరద్ ఋతువు: ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య, దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజసూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ సా. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## మేధో సంపత్తి వివాదాలకు ఆ హైకోర్టే శరణ్యం అనుకోవడం భ్రమ

- 'ఫోరమ్ షాపింగ్'పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఫోరమ్ షాపింగ్ లేదా లిటిగేషన్ టూరిజం పోకడలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం
- కర్ణాటక, తమిళనాడుకు చెందిన సంస్థల వివాదాన్ని ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేయడంపై ఆక్షేపణ
- సంబంధిత ఐపీ దావాను ఢిల్లీ నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసిన సుప్రీం ధర్మాసనం
- హైకోర్టుల మధ్య ఎలాంటి అంతరాలు, క్రమానుగత వ్యత్యాసాలు ఉండవని స్పష్టీకరణ



## కుల్గామ్‌లో సీఆర్‌పీఎఫ్ శిబిరంపై ఉగ్రదాడి

- ముగ్గురు జవాన్లకు గాయాలు!
- చెక్‌పోస్టు వద్ద మోటార్‌సైకిల్‌పై వచ్చి కాల్పులు.. ఇద్దరి పరిస్థితి విషమం!

# ఎత్తిపోతల పథకాలకు జలహారతి



- 789 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు రూ.632 కోట్లకు పైగా నిధులు
- ఖరీఫ్ ప్రారంభానికి ముందే మరమ్మతులు పూర్తి చేయాలి
- 36 సాగునీటి ప్రాజెక్టులకు రెండున్నరేళ్ల గడువు
- జలహారతి కార్పొరేషన్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు
- 4,171 ఎకరాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు.. 903.1 మెగావాట్ల ఉత్పత్తికి ప్రణాళిక

అమరావతి:

రాష్ట్రంలో సాగునీటి వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు నిర్వీర్యమైన ఎత్తిపోతల పథకాలకు తిరిగి జీవం పోసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పనిచేయకుండా నిలిచిపోయిన 789 ఎత్తిపోతల పథకాలన్నింటినీ పునరుద్ధరించి, వచ్చే జూన్ నాటికి వాటి ద్వారా నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యేలోగా మరమ్మతులన్నీ పూర్తి - మిగతా3లో



## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీకి ఆరు జాతీయ అవార్డులు!

- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా పురస్కారాల స్వీకరణ
- ఐదు నగరపాలక సంస్థలు, కుప్పం మున్సిపాలిటీకి గుర్తింపు
- స్వచ్ఛ్ సెహర్ జోడీ విభాగంలో తిరుపతి--కుప్పంకు మూడో స్థానం
- నేషనల్ క్లీన్ సిటీ విభాగంలో విజయవాడకు మూడో ర్యాంకు
- గుంటూరుకూ జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు

అమరావతి

పట్టణ పారిశుద్ధ్య నిర్వహణలో ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2025--26 అవార్డుల్లో రాష్ట్రం ఆరు పురస్కారాలను సాధించింది. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, వ్యర్థాల ప్రాసెసింగ్ వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన నగరాలు, పట్టణాలకు ఈ అవార్డులు దక్కాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర' కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్మికుల కృషి, అధికారుల పర్యవేక్షణ ఈ గుర్తింపునకు దోహదపడ్డాయని ప్రభుత్వం పేర్కొంది. దేశ రాజధాని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల - మిగతా3లో




## రైతులకు కేంద్రం భారీ ఊరట..

- రూ.62,370 కోట్ల ఎరువుల సబ్సిడీకి ఆమోదం!
- రబీ 2026-27 సీజన్‌కు భారీగా నిధుల కేటాయింపు..
- డీఏపీ బస్తా ధర రూ.1,350గానే కొనసాగింపు!
- ముద్రా రుణాలకు మరో ఐదేళ్ల పొడిగింపు..
- స్టాండప్ ఇండియా పథకానికీ గ్రీన్ సిగ్నల్!
- యుగే యుగీన్ మ్యూజియానికి రూ.3,230 కోట్లు..
- నోయిడా మెట్రో విస్తరణకు రూ.2,390 కోట్లు!

## రామమందిర విరాళాల లెక్కలు బయటపెట్టాలి

- విరాళాల సేకరణ నుంచి లెక్కింపు వరకు అవకతవకల ఆరోపణలు..
- సమగ్ర దర్యాప్తునకు జైరాం రమేశ్ డిమాండ్!
- 2021లోనే అక్రమాలపై ఫిర్యాదు చేశారంటూ ప్రస్తావన..
- ఫిర్యాదు చేసిన అధికారినే తొలగించారని ఆరోపణ!
- ఎస్ఐటీ నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదు?
- మోదీ, యోగి ప్రభుత్వాలపై కాంగ్రెస్ నేత ప్రశ్నలు!





## విదేశీయులకు వీసా విధానంలో భారీ మార్పులు

- 13 కేటగిరీలు 9కి కుదింపు!
- ఉప విభాగాలు 49 నుంచి 23కి తగ్గింపు..
- దరఖాస్తు ఫారాల్లో 70 శాతం వరకు ఫీల్డ్స్ తొలగింపు!
- వీసా ప్రక్రియను సరళతరం చేసిన కేంద్ర హోం శాఖ..
- విదేశీ సందర్శకులకు మరింత సులభంగా అనుమతులు!

# ఏపీలో 23 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల నగారా!

- నేడు మధ్యాహ్నం 12.30 గంటలకు షెడ్యూల్ విడుదల
- న్యాయపరమైన చిక్కులు తొలగడంతో ఎన్నికలకు మార్గం సుగమం
- నాలుగు నగరపాలక సంస్థలు.. 19 మున్సిపాలిటీలకు ఎన్నికలు
- ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా ప్రకటన



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో పెండింగ్‌లో ఉన్న 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. న్యాయపరమైన చిక్కులు, వివాదాలు తొలగిపోవడంతో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. గురువారం (నవంబర్ 12) మధ్యాహ్నం 12.30 గంటలకు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా మీడియా సమావేశంలో ఎన్నికలకు సంబంధించిన వివరాలను వెల్లడించనున్నారు. రాష్ట్రంలో ఇటీవల 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే వివిధ కారణాలతో 23 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో శ్రీకాకుళం, కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థలతో పాటు మరో 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు ఉన్నాయి. ఆయా సంస్థలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రిజర్వేషన్లను ఖరారు చేసింది. వార్డుల వారీగా కేటాయింపులు కూడా ప్రకటించింది.

## ఏపీలో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావం!



- 'పరివర్తన రాజనీతి పార్టీ'ని ప్రకటించిన విజయసాయిరెడ్డి
- 'దేశం కోసం.. ధర్మం కోసం' నినాదంతో పీఆర్‌పీ ఏర్పాటు
- కాషాయం, తెలుపు రంగులతో పార్టీ జెండా ఆవిష్కరణ
- వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలని పిలుపు
- యువతలో నాయకత్వ లక్షణాలను ప్రోత్సహిస్తామని వెల్లడి
- సీఎం కావాలనే ఆశ లేదని.. యువత నుంచే సీఎం అభ్యర్థి ఎంపిక చేస్తానని ప్రకటన



## అయోధ్యలో అద్భుత రామ్ దర్బార్

- 220 టన్నుల ఇసుకతో ప్రపంచ రికార్డు!
- 58 అడుగుల పొడవు.. 20 అడుగుల ఎత్తుతో భారీ సైకత శిల్పం!
- ఏడు రోజుల పాటు శ్రమించిన కళాకారుడు మధురేంద్ర కుమార్ బృందం..
- బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు!
- సరయూ తీరంలో కనువిందు చేస్తున్న రామమందిర నమూనా..

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీ నగరాల హవా.. విశాఖకు అగ్రతాంబూలం

- స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 ర్యాంకింగ్స్
- 10 లక్షల జనాభా కేటగిరీలో గ్రేటర్ విశాఖకు మొదటి స్థానం
- దేశంలోనే 3వ అత్యంత స్వచ్ఛమైన నగరంగా విజయవాడ
- 3 నుంచి 10 లక్షల జనాభా విభాగంలో గుంటూరుకు 3వ ర్యాంకు
- దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా నవీ ముంబై ఎంపిక



# అడ్డంకులు ఎంతవచ్చినా వెనక్కి తగ్గేది లేదు.. సర్పంచ్ ఎన్నికల్లో కసిగా పోరాడుతాం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల నవంబర్ 11( ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఈరోజు పోరుమామిళ్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్సీ శ్రీ డీసీ గోవిందరెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ అధికార కూటమి శ్రేణులు పోలీసు వ్యవస్థను, అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ఎన్ని రకాల ఒత్తిళ్లు తెచ్చినా, అడ్డంకులు సృష్టించినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టిపరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్సీ శ్రీ డీసీ గోవిందరెడ్డి అత్యంత ఘాటుగా స్పష్టం చేశారు. రాబోయే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ తరపున ధైర్యంగా పోటీ చేసే అభ్యర్థులకు, పోరాడే కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అన్ని వేళలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.బుధవారం పోరుమామిళ్ల మండల కేంద్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పోరుమామిళ్ల మండల అబ్జర్వర్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డిలతో కలసి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా గడిచిన స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వం మరియు టీడీపీ నాయకులు సాగించిన అక్రమాలు, దౌర్జన్యాలను ఆధారాలతో సహా ఎండగట్టారు.

### మున్సిపల్ నుంచి జడ్పీటీసీ వరకు.. అంతా అక్రమాల పర్వమే!

ఎమ్మార్జూశీశ్రీఅఖిశ్రీ విమర్శలు చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన క్షణం నుంచే బద్వేల్ నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారని డీసీ గోవిందరెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నుంచి మొదలుకొని ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల వరకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగకుండా టీడీపీ నాయకులు అడుగడుగునా కుట్రలు పన్నారని తెలిపారు. టీడీపీ ఇన్‌చార్జి సూర్యనారాయణరెడ్డి ప్రత్యక్ష మార్గదర్శకత్వంలో టీడీపీ దుండగులు పోలీసులను తమ జేబు సంస్థగా మార్చుకుని, తమ పార్టీ అభ్యర్థులపై భౌతిక దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. నామినేషన్ వేయడానికి వచ్చిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల చేతుల్లోని నామినేషన్ పత్రాలను లాక్కొని బహిరంగంగా చించివేయడం, పోటీ నుంచి తప్పుకోవాలని బెదిరించడం, నియోజకవర్గంలో తీవ్ర భయాందోళనలు సృష్టించడం వంటి అప్రజాస్వామిక ఘటనలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బద్వేల్ మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేయకుండా ప్రతిచోటా తీవ్ర ఆటంకాలు కల్పించారని మండిపడ్డారు.పోలింగ్ కేంద్రాలపై దాడులు--బూత్ ఏజెంట్లపై భౌతిక దౌర్జన్యాలు నియోజకవర్గంలోని కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, గోపవరం మండలాల్లో అనేక ప్రతికూలతల నడుమ వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థులు ధైర్యంగా బరిలో నిలిచారని డీసీ గోవిందరెడ్డి గుర్తుచేశారు. అయితే అభ్యర్థులు ప్రచారం ప్రారంభించిన నాటి నుంచి పోలింగ్ ముగిసే వరకు అధికార పక్షం వారిని వేధింపులకు గురిచేసిందని వాపోయారు. ముఖ్యంగా కలసపాడు మండలంలో ఎన్నికల నియమావళిని పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. పోలింగ్‌కు ముందు రోజు రాత్రి పుత్తా నరసింహారెడ్డి తన వందలాది మంది అనుచరులతో కలసపాడుకు చేరుకుని వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఇళ్లపై పడి భయపెట్టారని, పోలింగ్ రోజున కేంద్రాల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ పోలింగ్ ఏజెంట్లను బలవంతంగా బయటకు ఈడ్చిపడేసి, అధికారిక ఎన్నికల పత్రాలను చించివేశారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని మిగిలిన మండలాల్లో కూడా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, క్షేత్రస్థాయి నాయకులు ఇటువంటి అనేక రకాల తీవ్ర వేధింపులను ఎదుర్కొన్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### 40 ఏళ్ల అనుభవం అంటే ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనా?

తనకు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని నిత్యం గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్య సూత్రాలను ఎంతమాత్రం గౌరవించడం లేదని గోవిందరెడ్డి విమర్శించారు. "ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించి ప్రజల తీర్పును స్వీకరించే ధైర్యం టీడీపీకి లేదు. ప్రజలపై, తమ పాలనపై నిజంగా నమ్మకం ఉంటే నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి. ఓటు హక్కును అడ్డుకుని గెలవాలనుకోవడం సిగ్గుచేటు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

### రూ. 50 లక్షల నుంచి రూ. 6 కోట్ల వరకు ముడుపులు!

స్థానిక సంస్థలను హస్తగతం చేసుకునేందుకు కూటమి నాయకులు ప్రజాస్వామ్యాన్ని వ్యాపారంగా మార్చేశారని డీసీ గోవిందరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీటీసీ వంటి కీలక పదవులను ఏకగ్రీవాల పేరిట దక్కించుకోవడానికి రూ. 50 లక్షల నుండి ఏకంగా రూ. 6 కోట్ల వరకు ముడుపులు చెల్లించారనే ప్రచారం సర్వత్రా సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో గెలవలేక డబ్బు సంచులు అడ్డం పెట్టుకుని పదవులను దక్కించుకోవాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికే తీరని కళంకమని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో జరిగిన అక్రమాలను, దౌర్జన్యాలను పత్రికా రంగానికి చెందిన మిత్రులు ప్రజల ముందుకు నిష్పాక్షికంగా తీసుకెళ్లారని, ప్రజలంతా ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

### సర్పంచ్ ఎన్నికలకు కార్యకర్తలకు .. అభ్యర్థులకు భరోసా!

రాబోయే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలైనా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, భయాందోళనలు, దౌర్జన్యాలు లేకుండా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను డీసీ గోవిందరెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి పౌరుడూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వినియోగించుకునేలా అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సమాయత్తమవుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు ఎవ్వరూ బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. బద్వేల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులను బరిలో నిలుపుతామని, నాయకులంతా సమష్టిగా శ్రమించి వారి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించడం ద్వారా కూటమి ప్రభుత్వ అరాచకాలకు, ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజల మద్దతుతో తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పోరుమామిళ్ల మండల మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కల్లూరి రమణారెడ్డి, ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు.కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో ప్రజాసేవకుడు ఆపదలో అండగా నిలిచే గోపిశెట్టి శ్రీను కు పెరిగిన మద్దతు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (నవంబర్ 11)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ ప్రత్తిపాడు గ్రామంలో రాజకీయం వేడెక్కింది. ఈసారి సర్పంచ్ రేస్ లో ప్రత్తిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ సమాజ సేవకుడు జన సైనికుడు గోపిశెట్టి శ్రీను నిలవడంతో గ్రామస్తుల్లో తీవ్ర ఆసక్తికర చర్చ నడుస్తోంది.ఎటువంటి స్వార్థం లేకుండా, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తానై ముందుండి ఆదుకునే మనస్తత్వం ఉన్న గోపిశెట్టి శ్రీనుకు గ్రామంలో మంచి పేరుందిలి. ఊరిలో ఎవరికి కష్టం వచ్చినా, ఆరోగ్య అత్యవసర పరిస్థితులు ఎదురైనా, లేదా పేద కుటుంబాలకు ఆర్థిక సాయం కావాలన్నా 'నేనున్నాను' అంటూ అండగా నిలిచే నాధుడిగా ఆయన నిరూపించుకున్నారు.జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న గోపిశెట్టి శ్రీనుకు స్థానికంగా మంచి ప్రజాదరణ ఉందిలి.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందు వరుసలో నిలిచారు. ముఖ్యంగా గ్రామంలో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రోడ్ల సమస్యలు, నిరుద్యోగ యువత సమస్యలపై ఆయన తరచూ స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. గోపిశెట్టి శ్రీను సర్పంచ్ రేసులోకి రావడంపై స్థానిక జనసేన శ్రేణులు, యువత తీవ్ర ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న శ్రీనును ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించుకోవాలని గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు. మా ఊరికి కావాల్సింది మాటల నాయకుడు కాదు, కష్టాల్లో తోడుండే చేతల నాయకుడు. ఆ లక్షణాలు గోపిశెట్టి శ్రీనులో స్పష్టంగా కనిపిస్తున్నాయి" అని స్థానికులు పేర్కొంటున్నారు.అందరికీ అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గోపిశెట్టి శ్రీను పోటీ పడుతుండటంతో ప్రత్తిపాడులో ఆయన విజయావకాశాలు మెండుగా ఉన్నాయని భావిస్తున్నారు.

## జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని నందికొట్కూరు పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్సూర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొని ఆజాద్‌కు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్, స్వాతంత్ర్యానంతరం దేశ విద్యారంగానికి బలమైన పునాదులు వేయడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు అబ్దుల్ రహీమాన్, కౌన్సిలర్లు బలుస భార్గవ్ తేజ, షేక్ నాయబ్, మహబూబ్ బాషా, బాషా, అబ్దుల్లా, పట్టణ యూత్ వింగ్ అధ్యక్షుడు హిదయతుల్లా (లడ్డు), రియాజ్, ఆదామ్, మునావర్, కరిముల్లా, పాణ్యం నాగరాజు, శంకర్, బాబు, మిట్టు, సమీర్, పైల్వాన్, జయరాముడు తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారికి సప్త నదీ జలాలతో శాస్త్రోక్తంగా అభిషేకం





**ఆలమూరు, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):** కార్తీక మాసం అనురాధ నక్షత్రాన్ని పురస్కరించుకుని చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో బుధవారం ప్రత్యేక ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పవిత్రమైన సప్త నదీ జలాలతో శాస్త్రోక్తంగా విశేష అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కుంకుమ పూజలు సమర్పించి ప్రత్యేక అర్చనలు చేశారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. లోక కల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సకల శుభాలు కలగాలని అమ్మవారిని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమం దేవస్థానం చైర్మన్ వీరి అప్పారావు గౌడ్, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బడింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి. వీర్రాజు చౌదరి పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది కార్యక్రమ ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టారు.శ్రీ నూకాంబికా అమ్మవారి కరుణాకటాక్షాలు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అమ్మవారి దయ ఉంటే సకల శుభాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

## రావులపాలెంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవా శిబిరం.



**రావులపాలెం, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):**పరిపూర్ణ మహావతార్ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యానుగ్రహంతో రావులపాలెంలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి నెల రెండో మంగళవారం నిర్వహించే ఉచిత వైద్య సేవా శిబిరం ఈ నెల కూడా విజయవంతంగా జరిగింది. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

### ఆయుర్వేద వైద్య సేవలు

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాజమహేంద్రవరానికి చెందిన ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ పి. హరీష్, ఎం.డి. ఆధ్వర్యంలో 42 మందికి ఉచితంగా ఆయుర్వేద వైద్య సేవలు అందించారు.

### స్త్రీల వ్యాధులకు ఉచిత పరీక్షలు

రావులపాలెంలోని గౌతమి హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ఎం. గ్రీష్మ, ఎం.బి.బి.ఎస్., ఎం.ఎస్. (గైనకాలజీ) స్త్రీల వ్యాధులకు సంబంధించి ఆరుగురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు.

### నరాలు, మెదడు సంబంధిత వ్యాధులకు చికిత్స

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రావులపాలెంలోని గౌతమి హాస్పిటల్‌లో డాక్టర్ రవికిరణ్ పడాల, ఎం.బి.బి.ఎస్., ఎం.డి., డి.ఎం. నరాలు, మెదడుకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న 36 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు.

### సేవాదళ్ సభ్యుల సమన్వయం

ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల పురుష సేవాదళ్, మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాలను సమన్వయం చేశారు.పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

## కంపమల్ల సర్పంచ్ బరిలో గోదుల.రవిప్రకాశ్ రెడ్డి సతీమణి శారదారెడ్డి

**గ్రామంలోని ప్రతి వీధి సమస్యపై అవగాహన.. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగారి సతీమణి శారదారెడ్డి**



**కోవెలకుంట్ల (కంపమల్ల) నవంబర్=11ప్రజాజ్యోతి** కంపమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో యువ నాయకుడు గోదుల రవిప్రకాశ్ రెడ్డి గారిసతీమణి శారదారెడ్డి నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. కోవీడు సంభవించినప్పుడు గ్రామంలో ఎఓక్క కుటుంబం పస్థులు ఉండకుండ ముడు దపాలుగా బియం బస్తాలు ఉప్పుపప్పు కురగాయలు అన్ని ఇచ్చి ఆదుకున్న కుటుంబం ఎపదవి లేనప్పుడు అన్ని చేశారంటే ఒకపదవి ఇచ్చి బాధ్యత మీదపేడితే ఇంక్క ఎంతచెచ్చాడో అలోచించండి ఎపద విలేకపోయిన కుంట్లకట్టా రోడ్డు ఏర్పాటు వేశారు గ్రామంలోని ప్రతి ప్రాంతం, ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగిన వ్యక్తిగా శారదరెడ్డికి స్థానికంగా గుర్తింపు ఉంది.గ్రామంలో ఎక్కడ రోడ్డు సమస్య ఉంది? ఏ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది? ఏ కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయి? ఎక్కడ వీధిలైట్లు పని చేయడం లేదు? ఏ ప్రాంతంలో విద్యుత్ లీకేజీ సమస్య ఉంది? ఎక్కడ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది? అనే అంశాలపై రవిప్రకాశ్ రెడ్డి సతీమణి శారదారెడ్డికి స్పష్టమైన అవగాహన ఉందని ఆమే అనుచరులు పేర్కొంటున్నారు.కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్లడం కాకుండా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలనే ఆలోచనతో భార్య భర్తలు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని కాలనీలకు సమాన ప్రాధాన్యత కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వీధిలైట్లు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడమే తన లక్ష్యంగా ముందుకు సాగాలని భావిస్తున్నట్లు సమాచారం.గ్రామంలోని ప్రతి వీధి సమస్యపై అవగాహన ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందిన గోదుల రవిప్రకాశ్ రెడ్డి సతీమణి శారదారెడ్డి సర్పంచ్‌గా అవకాశం వస్తే కంపమల్ల అభివృద్ధికి ఎలాంటి మార్పులు తీసుకొస్తారో వేచి చూడాలి!

# ఎత్తిపోతల పథకాలకు జలహారతి..

-మొదటిపేజీ తరువాయి

చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రాధాన్యంగా గుర్తించిన 36 సాగునీటి ప్రాజెక్టులను వచ్చే రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి నిధుల కొరత రానివ్వబోమని, పనుల్లో జాప్యం జరగకుండా నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ, నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, సౌర విద్యుత్ ఉత్పత్తి అవకాశాలపై చర్చించారు.

### 789 ఎత్తిపోతల పథకాలకు పునరుజ్జీవం

రాష్ట్రంలో నిలిచిపోయిన 789 ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించేందుకు సుమారు రూ.632.07 కోట్లు అవసరమవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ పథకాలను తిరిగి అందుబాటులోకి తీసుకువస్తే సుమారు 7.49 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించవచ్చని తెలిపారు. మరమ్మతులకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. అంచనాలు సిద్ధమైన వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని, ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### జలహారతి కార్పొరేషన్‌లో ప్రత్యేక విభాగం

ఎత్తిపోతల పథకాల నిర్వహణకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థ ఉండాలని చంద్రబాబు సూచించారు. జలహారతి కార్పొరేషన్ ద్వారా ఈ పథకాల పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇందుకోసం కార్పొరేషన్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరాన్ని బట్టి ప్రతి జిల్లాకు ఒక చీఫ్ ఇంజినీర్ లేదా సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను నియమించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. పథకాల పనితీరు, నిర్వహణ, మరమ్మతులపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### 36 ప్రాజెక్టులకు రెండున్నరేళ్ల గడువు

రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యంగా గుర్తించిన 36 సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే రెండున్నరేళ్లలో వాటిని పూర్తి చేసేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రాజెక్టుల వారీగా పనుల పురోగతి, అవసరమైన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని



తెలిపారు. నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోకుండా అవసరమైన ఆర్థిక వనరులు సమకూరుస్తామని స్పష్టం చేశారు.

### 4,171 ఎకరాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు

జలవనరుల శాఖ పరిధిలో అందుబాటులో ఉన్న భూములను సౌర విద్యుత్ ఉత్పత్తికి వినియోగించుకునే అవకాశాలపైనా సమావేశంలో చర్చించారు. శాఖ పరిధిలో మొత్తం 5,565 ఎకరాల భూమి ఉండగా, అందులో 4,061 ఎకరాలను సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ భూముల ద్వారా 877.3 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని వివరించారు. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని 84 ప్రాంతాల్లో 110 ఎకరాలను సౌర విద్యుత్ ప్లాంట్లకు వినియోగించవచ్చని గుర్తించారు. వీటి ద్వారా మరో 25.8 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని తెలిపారు. మొత్తంగా 4,171 ఎకరాల్లో ప్లాంట్లు ఏర్పాటు చేస్తే 903.1 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని అధికారులు వెల్లడించారు.

కాలువలపైనా సౌర, జల విద్యుత్ ఉత్పత్తి

శాఖ భూములతో పాటు కాలువలపై కూడా సౌర విద్యుత్ ఉత్పత్తి అవకాశాలను పరిశీలించాలని చంద్రబాబు సూచించారు. సాగు సీజన్‌లో ఎత్తిపోతల పథకాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అవసరానికి మించి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేసి ఆదాయం పొందే అవకాశాలను అధ్యయనం చేయాలని తెలిపారు. రవాణా, విద్యుత్ ఉత్పత్తి, సౌర విద్యుత్, వ్యవసాయ రంగాలను సమన్వయం చేయడం ద్వారా అదనపు ఆదాయ వనరులను సృష్టించవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

### వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుపై అధ్యయనం

జలవనరుల వినియోగానికి సంబంధించి కూడా నియంత్రణ వ్యవస్థ అవసరమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. విద్యుత్ రంగంలో ఉన్న రెగ్యులేటరీ కమిషన్ తరహాలో వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. పోర్టులు, విద్యుత్ రంగాల్లో మాదిరిగా సాగునీటి రంగంలోనూ ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ఉంటే నీటి వినియోగాన్ని సమర్థంగా నిర్వహించవచ్చని తెలిపారు. గంగా--కావేరి నదుల అనుసంధానం వంటి భారీ ప్రాజెక్టుల ద్వారా రవాణా, విద్యుత్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలకు ప్రయోజనం కలిగే అవకాశాలున్నాయని వివరించారు. వివిధ రంగాల అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగంపై నిర్ణయాలు తీసుకునే విధంగా వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ప్రతిపాదనను అధ్యయనం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీకి ఆరు జాతీయ అవార్డులు!

-మొదటిపేజీ తరువాయి

ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పురపాలక శాఖ మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ అవార్డులను స్వీకరించారు.

### ఐదు కార్పొరేషన్లు.. కుప్పం మున్సిపాలిటీ

రాష్ట్రంలోని ఐదు నగరపాలక సంస్థలతో పాటు ఒక మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. విశాఖపట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి నగరపాలక సంస్థలు అవార్డులు సాధించగా, చిత్తూరు జిల్లాలోని కుప్పం మున్సిపాలిటీ కూడా పురస్కారాన్ని దక్కించుకుంది.

### తిరుపతి--కుప్పం జోడీకి మూడో ర్యాంకు

స్వచ్ఛ్ షెహర్ జోడీ విభాగంలో తిరుపతి--కుప్పం జంట దేశవ్యాప్తంగా మూడో ర్యాంకును సాధించింది. ఈ విభాగంలో తిరుపతి మెంటార్ సిటీగా, కుప్పం మెంటీ సిటీగా ఎంపికయ్యాయి. పట్టణాల మధ్య పరస్పర సహకారం, పారిశుద్ధ్య నిర్వహణలో అనుభవాల మార్పిడి వంటి అంశాలకు ఈ విభాగంలో ప్రాధాన్యం ఉంటుంది.

### విజయవాడ, గుంటూరుకు ప్రత్యేక గుర్తింపు

నేషనల్ క్లీన్ సిటీ విభాగంలో విజయవాడ నగరపాలక సంస్థ మూడో ర్యాంకుకు ఎంపికైంది. 3 నుంచి 10 లక్షల జనాభా కలిగిన నగరాల విభాగంలో గుంటూరు మూడో ర్యాంకును సాధించింది. ఇక రాష్ట్రంలో తొలి స్వచ్ఛ్ సిటీగా రాజమహేంద్రవరం గుర్తింపు పొందింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు నగరాలు, పట్టణాల పారిశుద్ధ్య నిర్వహణకు జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయి.

### కార్మికుల శ్రమతోనే గుర్తింపు: మంత్రి నారాయణ

'స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర' సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వల్లే ఆరు అవార్డులు సాధ్యమయ్యాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల నిరంతర శ్రమ, అధికారుల పర్యవేక్షణతోనే ఈ గుర్తింపు లభించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే స్వచ్ఛతా కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని తెలిపారు.

## ఏపీలో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావం!

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్‌పీ)ని ప్రకటించారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పేరుతో పాటు జెండాను ఆవిష్కరించారు. కాషాయం, తెలుపు రంగుల మధ్యలో అశోకచక్రం ఉండేలా పార్టీ జెండాను రూపొందించారు. 'దేశం కోసం.. ధర్మం కోసం' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు విజయసాయిరెడ్డి వెల్లడించారు.

### ప్రజల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు

పార్టీ ఆవిర్భావ కార్యక్రమం అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ఏ ఒక్క నాయకుడి వల్లనో రాష్ట్రం, దేశం మారిపోవని అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏ ఒక్క నాయకుడి చేతుల్లోనూ లేదని, ప్రజల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఓటు వేసినంత మాత్రాన ప్రజల బాధ్యత ముగిసిపోదని చెప్పారు. ప్రభుత్వాలు ఏవైనా తాము చేసిన మంచి పనులనే ప్రచారం చేసుకుంటాయని, అయితే మంచి పని ఎవరు చేసినా అభినందించాలని సూచించారు. తప్పు ఎవరు చేసినా ఆధారాలతో ప్రశ్నించాలని, ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న హక్కు అని వ్యాఖ్యానించారు.

### యువతే పార్టీకి ప్రధాన బలం

తాను మరో నాయకుడిని తయారు చేయడానికి పార్టీ పెట్టలేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. యువతలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను వెలికితీసి, వారిని నాయకులుగా తీర్చిదిద్దడమే పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రతి సామాజిక వర్గం నుంచి నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కావాలనే ఆశ తనకు లేదని, యువతలోనే సీఎం అభ్యర్థిని ఎంపిక చేస్తానని ప్రకటించారు.

### కుటుంబ రాజకీయాలపై విమర్శలు

రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలను రెండు కుటుంబాలే శాసిస్తున్నాయని విజయసాయిరెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కొద్దిమంది కుటుంబాల ఆధిపత్యమే కొనసాగాలా అని ప్రశ్నించారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త తరానికి రాజకీయాల్లో అవకాశాలు కల్పించడమే తమ పార్టీ ఉద్దేశమని వివరించారు.

### ఆధారాలతో ప్రశ్నించాలి

ప్రభుత్వాలు చేసే పనులను ప్రజలు నిశితంగా పరిశీలించాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. మంచి పనులను అభినందిస్తూనే, తప్పులను ఆధారాలతో ప్రశ్నించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం, యువత నాయకత్వం, సామాజిక వర్గాల ప్రాతినిధ్యమే లక్ష్యాలుగా పరివర్తన రాజనీతి పార్టీ పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. రాజకీయాల్లో కొత్త ప్రత్యామ్నాయంగా ఎదగడమే లక్ష్యంగా పీఆర్‌పీ ఆవిర్భవించినట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. పార్టీ విధానాలు, కార్యాచరణ, సంస్థాగత నిర్మాణంపై మరిన్ని వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# ముందున్న మొసళ్ల పండుగ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై కూటమి ఎంతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అధిక స్థానాల్లో కూటమి విజయం సాధించినప్పటికీ ముందున్న సవాళ్లు మరియు క్షేత్రస్థాయి బాధ్యతలు మరింత పెద్దవని చెప్పవచ్చు. ఎన్నికల్లో గెలవడం ఒక ఎత్తయితే, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మరో ఎత్తు. అలాగే రానున్న రెండున్నరేళ్ల సమయం అత్యంత కీలకం. చివరి ఏడాది ఎన్నికల ఏడాది. ఇక మిగిలింది ఏడాదిన్నర మాత్రమే. ఈ ఏడాదిన్నర మాత్రమే కూటమి ప్రభుత్వానికి సమయం ఉంది. ఈ ఏడాదిన్నర కాలం కూటమికి కీలకమనే చెప్పాలి. ఎందుకంటే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించినప్పటికీ పోలింగ్ శాతం పెరగకపోవడం ఆందోళన కలిగించే అంశమే. అందుకే రానున్న రెండున్నరేళ్లు కూటమి ప్రభుత్వం అనేక అంశాలపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జాగ్రత్తపడకపోతే అంతే హామీల అమలు... సూపర్ సిక్స్ హామీల అమలు పెద్ద టాస్క్ అని చెప్పాలి. కూటమి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైన 'సూపర్ సిక్స్' పథకాలను పూర్తి స్థాయిలో, నిరంతరాయంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం పెద్ద సవాల్. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక లోటును అధిగమిస్తూ, ఒకవైపు సంక్షేమ పథకాలను, మరోవైపు అభివృద్ధి పనులను సమన్వయం చేసుకోవడం కత్తిమీద సాము లాంటిది. స్థానిక సంస్థలలో గెలిచినంత మాత్రాన సరిపోదు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు తగిన నిధులు కేటాయించి, గ్రామ మరియువార్డు స్థాయిల్లో మౌలిక వసతుల రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిని పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కొత్త పరిశ్రమలను ఆకర్షించడం, ఐటీ రంగ అభివృద్ధి మరియు ఉద్యోగ నియామకాలు వేగవంతం చేయాలి. కేవలం ఎన్నికల విజయాల సంబరాలకే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పాలనను ఎంత సమర్థవంతంగా అందిస్తారనే దానిపైనే కూటమి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. 2019 ఎన్నికలలోనూ చంద్రబాబు తాను చేసిన అభివృద్ధి, సంక్షేమం ఒడ్డును పడేస్తుందని గట్టిగా భావించారు. కానీ బొమ్మ తిరగబడిందన్న విషయం గుర్తుంచుకోవాలి. ప్రతిపక్ష వైసీపీ బలం ఏ మాత్రం తగ్గలేదన్నది కూడా సుస్పష్టం. అలాగే 2024 ఎన్నికలకు ముందు జగన్ కూడా స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను చూసి మురిసిపోయారు. కానీ ఆ రోజు ఎన్నికల్లో ప్రజలు దిమ్మతిరిగే తీర్పు ఇచ్చారు. పదకొండు సీట్లకే పరిమితం చేశారు. చేసిన మంచి పనులు చెప్పుకోవడం మంచిదే అయినా..ప్రజలు కేవలం వాటిని చూసే గెలిపిస్తారని అనుకోవడం మాత్రం ఊహాజనితమే. గత కొన్ని ఎన్నికల నుంచి ప్రజలు అదేరకమైన తీర్పు చెబుతూ వస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను చెప్పుకోవడంతో పాటు తమ ప్రభుత్వంలో ఉన్న లోటు పాట్లను కూడా సరిదిద్దుకోవాల్సి ఉంటుంది. ఎమ్మెల్యేలపై అసంతృప్తి, అవినీతి వంటివి సాధారణ ఎన్నికల్లో బలంగా పనిచేస్తాయని చెప్పక తప్పదు. మరొకవైపు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరగాల్సి ఉంటుంది. కేవలం పింఛన్లు పంపిణీ చేశామని చెప్పుకుంటే సరిపోదు. వారికి ఎప్పటికప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆర్థికంగా ఆదుకుంటేనే కూటమి పక్షాన నిలబడతారు.




లేకుంటే పడిపోతారు.

రాజానగరంలో సెటైర్లు

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీల హవా కనిపించినప్పటికీ, తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం నియోజకవర్గం మాత్రం భిన్నమైన ఫలితాలను నమోదు చేసింది. ముఖ్యంగా జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కుటుంబానికి ఈ ఎన్నికలు ఊహించని షాక్ ఇచ్చాయి. ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి సీతానగరం జెడ్పీటీసీ స్థానంలో ఓటమి చెందడం రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసింది. వైసీపీ అభ్యర్థి కరుటూరి శ్రీహరి బాబు ) ఏకంగా 2,607 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం జనసేన వర్గాలను నిరాశకు గురిచేసింది.రాష్ట్రవ్యాప్తంగా కూటమి అనుకూల ఫలితాలు వస్తున్న సమయంలో రాజానగరంలో మాత్రం వైసీపీ మంచి ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ఆసక్తికరంగా మారింది. ఈ ఫలితాలు స్థానిక రాజకీయ సమీకరణాలపై కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా ఎమ్మెల్యే సొంత కుటుంబానికి చెందిన అభ్యర్థి ఓటమి చెందడంతో ఆయన రాజకీయ బలంపై ప్రత్యర్థులు ప్రశ్నలు సంధిస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఎన్నికల ఫలితాలు ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో బత్తుల బలరామకృష్ణ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ వైసీపీ అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పులివెందులలో ఓడిస్తామంటూ గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు స్థానిక ఎన్నికల ఫలితాలను జోడించి సెటైర్లు వేస్తున్నారు. సొంత నియోజకవర్గంలోనే కుటుంబ సభ్యురాలిని గెలిపించుకోలేకపోయిన నాయకుడు పులివెందుల గురించి మాట్లాడటం ఏమిటంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ విమర్శలు జనసేన శ్రేణులకు ఇబ్బందికరంగా మారాయి.మరోవైపు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అనుచరులు మాత్రం ఈ విజయాలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, క్షేత్రస్థాయిలో నాయకులను కలుపుకొని వెళ్లడం వల్లే మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. జక్కంపూడి రాజా నాయకత్వం మరోసారి తన ప్రభావాన్ని నిరూపించుకుందని అభిమానులు ప్రచారం చేస్తున్నారు. ఆయనను ఎదుర్కొన్న తర్వాతే ఇతర రాజకీయ ప్రత్యర్థుల గురించి మాట్లాడాలంటూ జనసేన ఎమ్మెల్యేకు సవాళ్లు విసురుతున్నారు.సీతానగరం, కోరుకొండ ప్రాంతాల్లోనూ వైసీపీ సాధించిన విజయాలను ఆ పార్టీ శ్రేణులు ప్రస్తావిస్తున్నాయి. సీతానగరంలో మొత్తం 21 ఎంపీటీసీ స్థానాలకు 18 స్థానాలను, కోరుకొండలో 23 స్థానాలకు 12 స్థానాలను కైవసం చేసుకున్నట్లు వైసీపీ అభిమానులు పేర్కొంటున్నారు. ఈ ఫలితాలను తమ నాయకత్వానికి, కేడర్ ఐక్యతకు నిదర్శనంగా చూపిస్తున్నారు. రాజానగరంలో వచ్చిన ఫలితాలు కేవలం ఒక స్థానానికి పరిమితం కాకుండా నియోజకవర్గ రాజకీయాల్లో మార్పునకు సంకేతమని వారు విశ్లేషిస్తున్నారు.అయితే, ఈ విజయాల వెనుక స్థానిక సమస్యలు, నాయకుల పనితీరు, పార్టీ కేడర్ మధ్య సమన్వయం వంటి అంశాలు కీలకంగా పనిచేసి ఉండవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన నియోజకవర్గంలో పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందనే చర్చ మొదలైంది. ముఖ్యంగా జనసేన నాయకత్వం క్షేత్రస్థాయిలో ప్రజలతో మరింత మమేకం కావాలని ఈ ఫలితాలు సూచిస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు.మొత్తానికి రాజానగరం స్థానిక ఎన్నికల ఫలితాలు కూటమి, వైసీపీ మధ్య రాజకీయ పోరును మరోసారి తెరపైకి తీసుకొచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా కూటమికి అనుకూల పవనాలు వీచినప్పటికీ, రాజానగరంలో వైసీపీ సాధించిన విజయాలు ఆ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. రాబోయే రోజుల్లో ఈ ఫలితాల ప్రభావం నియోజకవర్గ రాజకీయాలపై ఎంతవరకు ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## బడి కోసం పోర్టల్ ద్వారా 10 కోట్ల నిధులు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ స్కూళ్లు, జూనియర్ కాలేజీలకు మౌలిక వసతుల కల్పించేందుకు దాతల నుంచి ప్రభుత్వం విరాళాలు సేకరిస్తోంది. 'బడి కోసం' పేరుతో పోర్టల్‌ను ప్రారంభించి దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు.



ఈ బడి కోసం పోర్టల్ ద్వారా విరాళాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఈ ఏడాది జులై 24న పోర్టల్‌ను ప్రారంభించగా.. ఇప్పటి వరకు దాతలు రూ.9.78 కోట్లు అందించారు. వస్తువులు, సివిల్ వర్క్ రూపంలో సాయం అందించారు.రాష్ట్రవ్యాప్తంగా 1,541 ప్రభుత్వ స్కూళ్లకు 1,679 మంది దాతలు విరాళాలు అందించారు.కొంతమంది దాతలు సర్కారు బడుల అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు తమ స్థాయికి తగ్గట్టు తక్కువ మొత్తంలో విరాళాలు అందిస్తున్నారు. ఈ విరాళాలలో అత్యధికంగా పల్నాడు జిల్లాకు రూ.89.36 లక్షలు, శ్రీకాకుళం జిల్లాకు రూ.73.28 లక్షలు, చిత్తూరుకు రూ.60.39 లక్షలు విరాళాల రూపంలో వచ్చాయి. రాష్ట్రంలో మొత్తం మీద 43,068 బడులకు పూర్తిస్థాయిలో అన్నిరకాల వసతులు కల్పించేందుకు రూ.6,320 కోట్లు అవసరమని అంచనా వేశారు. బడి కోసం పోర్టల్ ద్వారా ప్రతి స్కూల్‌కు అవసరమైన సామాగ్రి, సివిల్ వర్క్స్ వివరాలను అందుబాటులో ఉంచారు. అదనంగా తరగతి గది నిర్మించడానికి రూ.18.50 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు.స్కూల్‌లో తరగతి గది, ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు దాతలు పూర్తిమొత్తం అందించాల్సి ఉంటుంది. విరాళాలు అందించే దాతలకు విద్యాశాఖ మంత్రి లోకేష్ నుంచి ప్రశంసాపత్రం అందుతుంది. ఈ విరాళాలు ఇవ్వాలనుకుంటున్న దాతలు ముందుగా పోర్టల్‌లో వ్యక్తిగత వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఒకవేళ దాతలు ఎవరైనా తరగతి గదులు, భవన నిర్మాణానికి పూర్తిగా నిధులిస్తే.. ఆ దాతల పేర్లను ఆయా గదులు, భవనాలకు పెడతారు. విద్యార్థులు కూర్చోవడానికి 11,080 డ్యుయల్ డెస్క్‌లు, 14,031 బడులకు గ్రీన్ చాక్‌పీస్ బోర్డులు అవసరమని అంచనా వేశారు.ఈ బడి కోసం పోర్టల్‌ను ప్రారంభించిన రోజే నెల్లూరు జిల్లాకు చెందిన ఓ పారిశ్రామికవేత్త రూ.4 కోట్లు విరాళంగా అందించారు. పోలవరం జెడ్పీ స్కూల్‌లో చదువుకుని.. ఆ దగ్గరలోనే జిరాక్స్ కేంద్రాన్ని నడుపుతున్న మరో వ్యక్తి రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. సివిల్ వర్క్స్‌లో భాగంగా స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి, తలుపులు, కిటికీలు, డెస్కులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, తరగతి గదుల నిర్మాణం వంటి అంశాలు కూడా ఉన్నాయంటున్నారు అధికారులు. మొత్తం మీద బడి కోసం పోర్టల్‌కు దాతల నుంచి మంచి స్పందన వస్తోంది. చాలామంది విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విరాళాలు వస్తాయని చెబుతున్నారు.

## ఘనంగా ప్రముఖ అడ్వకేట్ మాధవరెడ్డి కుమార్తె మీరాదేవి వివాహం -హాజరైన మిత్రబృందం



**బనగానపల్లె,నవంబర్ 11, ప్రజాజ్యోతి** బనగానపల్లె ప్రముఖ అడ్వకేట్ తమిదెల మాధవరెడ్డి కుమార్తె మీరాదేవి వివాహం మార్కాపురం జిల్లా గిద్దలూరు నందు గల తిరుమల కన్వెన్షన్ నందు ఘనంగా జరిగినది ఈ వివాహము నాకు మాధవరెడ్డి మిత్రబృందము బనగానపల్లె నియోజకవర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈడిగ వెంకటరమణ గౌడ్, నెహ్రూ విద్యాసంస్థల అధినేత కోడూరు హరినాథ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు బీవీ సుబ్బారెడ్డి, బనగానపల్లె మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుండం శేషిరెడ్డి, రఘూనాథ్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ మురళి తదితరులు హాజరు అయి వధూవరులను ఆశీర్వదించడం అయినది

## ఘనంగా భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను నందికొట్కూరులోపట్టణంలోని టీడీపీ మండల కన్వీనర్ సౌదీ చాందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు షకీల్ అహ్మద్, రసూల్ ఖాన్, మహబూబాషా,పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి, జాతీయ సమైక్యతకు ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

## నూతన వదూవరులనుఆశీర్వదించిన బీసీ:ఇందిరారెడ్డి



**బనగానపల్లె:నవంబర్=12ప్రజాజ్యోతి** సంజామల మండలం రామిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన శ్రీమతి మంచాల లక్ష్మీదేవి మరియు రామకృష్ణారెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు ముక్కమళ్ల- ఆల్వకొండ క్రాస్ రోడ్డులోని శ్రీ ఆంజనేయస్వామి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

## రాప్తాడు పాఠశాల ఘటనలో గాయపడిన వాల్మీకి గోపికను పరామర్శించినపామిడి సాకే ఓబులేసు, వాల్మీకి అశోక్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** భారతీయ అంబేద్కర్ మిషన్ జాతీయ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు వాల్మీకి గోపాల్ బెంగళూరులోని మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య సేవల కేంద్రం అయిన మణిపాల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వాల్మీకి గోపికను బుధవారం పరామర్శించారు. జరిగిన సంఘటనను వారి తల్లిదండ్రులను, రాప్తాడు ఎంఈఓ కుళ్లాయప్పను అడిగి తెలుసు కున్నారు. వారి తల్లిదండ్రులకు మనోధైర్యం నింపారు.అనంతపురం జిల్లా రాప్తాడు పాఠశాలలో చోటుచేసుకున్న ఉన్మాది దాడి ఘటనను తెలుగుదేశం పార్టీ నాయకులు పామిడి సాకే ఓబులేసు, తెలుగుదేశం నాయకులు వాల్మీకి అశోక్ వాల్మీకి ధర్మ సమాజ్ నాయకుడు వాల్మీకి గోపాల్ తీవ్రంగా ఖండించారు. తరగతి గదిలోకి చొరబడిన ఉన్మాది విద్యార్థినిపై రంపంతో దాడి చేయడంతో పాటు, అడొచ్చిన మరో విద్యార్థినిపై కూడా దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనలకు గురై కన్నీళ్లు పెట్టుకోవడం హృదయవిదారకమని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ద్వారా గట్టి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు వాల్మీకి ధర్మ సమాజ్ నాయకులు మరియు జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## 100కే కందిపప్పు.. 125కి పామాయిల్

**రేషన్ షాపుల ద్వారా తక్కువ ధరకు నిత్యావసరాలు**

**వచ్చే మూడు నెలలు అమలు.. ప్రభుత్వం ఉత్తర్వులు**



**నంద్యాల:నవంబర్=11 ప్రజాజ్యోతి** రానున్న క్రిస్మస్, సంక్రాంతి పండగలను దృష్టిలో పెట్టుకుని రేషన్ కార్డులున్న పేదలకు తక్కువ ధరలకే నిత్యావసర సరుకులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చౌక ధరల దుకాణాల ద్వారా రూ.100కే కిలో కందిపప్పు, రూ.125కే లీటరు పామాయిల్, రూ.25కే కిలో గోధుమ పిండి చొప్పున అందించడం ద్వారా పేదలకు ధరల భారం నుంచి ఊరట కల్పించనున్నారు. డిసెంబరు నుంచి మూడు నెలలపాటు రాయితీపై నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల మూడు నెలలకు గానూ రూ.300.60 కోట్ల మేర ఆర్థిక భారం పడనుంది. ఈ మేరకు రాష్ట్ర సివిల్ సప్లయీస్ కమిషనర్, ప్రభుత్వ ఎక్స్-అఫీషియో కార్యదర్శి కె.కన్నబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## సీకే దిన్నెలో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి 11/11/2026**

**కడప:** చింతకొమ్మదిన్నె మండలం మూలవంక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశ విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుడు ఎండీ మునీమ్ మాట్లాడుతూ భారతదేశంలో విశ్వవిద్యాలయాల మంజూరు సంఘం (యూజీసీ) ఏర్పాటుతో పాటు విద్యా, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఎండీ మునీమ్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇర్షాద్, సతీష్, ఖదీర్, షీలా, సాబీరా పర్వీన్, సనోబార్, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రామ పంచాయతీలకు మూడు విడతలుగా ఎన్నికల నిర్వహణ.

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



**పోడూరు.ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.నవంబర్ 11.**పశ్చిమగోదావరి జిల్లాలోని గ్రామ పంచాయతీలకు మండలాల వారీగా మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు సవరించిన షెడ్యూల్ ప్రకారం ప్రతిపాదనను రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మొదటి విడతలో అయిదు మండలాలలోని 90 గ్రామ పంచాయతీలకు అందలి 1006 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని ఇందుకు 1062 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చెయ్యటం జరిగిందన్నారు. మొదటి విడతలో మండలాల వారీగా ఆచంట12 పంచాయతీలు మొగల్తూరు 17 పంచాయతీలు నరసాపురం 28 పంచాయతీలు పెనుగొండ,15 పంచాయతీలు పెనుమంట్ర 18 పంచాయతీలలో ఎన్నికలు జరుగుతాయన్నారు. రెండవ విడతలో ఆరు మండలాలలోని 121 గ్రామ పంచాయతీలకు అందలి 1286 వార్డులకు ఎన్నికలుజరుగుతాయని ఇందుకు 1372 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చెయ్యటం జరిగిందన్నారు. రెండవ విడతలో మండలాల వారీగా అత్తిలి 18, పంచాయతీలు గణపవరం 25 పంచాయతీలు ఇరగవరం 21 పంచాయతీలు పెంటపాడు 21 పంచాయతీలు తాడేపల్లిగూడెం 27పంచాయతీలు తణుకు 9, పంచాయతీలలో ఎన్నికలు జరుగుతాయన్నారు. మూడవ విడతలో తొమ్మిది మండలాలలోని 182 గ్రామ పంచాయతీలకు అందలి 1914 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని ఇందుకు 1948 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చెయ్యటం జరిగిందన్నారు. మూడవ విడతలో మండలాల వారీగా యలమంచిలి 30 , పంచాయతీలు పాలకొల్లు 22 పంచాయతీలు పోడూరు 16 పంచాయతీలు ఆకివీడు16 పంచాయతీలు భీమవరం 21 పంచాయతీలు కాళ్ల 21 పంచాయతీలు పాలకోడేరు14 పంచాయతీలు ఉండి 19 పంచాయతీలు వీరవాసరం 23, పంచాయతీలలో ఎన్నికలు జరుగుతా యన్నారు.జిల్లాలోని మొత్తం 20 మండలాలలో 393 గ్రామ పంచాయతీలలో 4,206 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని ఇందుకు 4,382 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చెయ్యటం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

## విద్యతోనే దేశ ప్రగతి సాధ్యం

**అబుల్ కలాం ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం నవంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యను సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. విద్య ద్వారానే సామాజిక అభివృద్ధితో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా బుధవారం భీమవరం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యారంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. విద్య ప్రతి ఒక్కరి హక్కుగా ఉండాలన్న ఆయన ఆలోచనలు సమాజ అభ్యున్నతికి మార్గదర్శకమని పేర్కొన్నారు. విద్య ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో పి. గ్లోరియా, డిప్యూటీ కలెక్టర్ పి. ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. సునీత, జిల్లా పంచాయతీ అధికారి పి. విజయభాస్కర్, మైనార్టీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ హెచ్.వి.ఎస్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పామిడి:** సురక్షిత్ బచ్పన్ అభియాన్ క్యాంపెయిన్‌లో భాగంగా పామిడిలోని శ్రీ టంగుటూరి చెన్నప్ప శ్రేష్ఠి హైస్కూల్‌లో సీడీపీవో ఎల్లమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పోక్సో చట్టంపై బాలబాలికలకు వివరించారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. బాలబాలికలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లైంగికంగా వేధించినా పోక్సో చట్టం కింద చర్యలు తీసుకుంటారని తెలిపారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గౌరీ, అంగన్‌వాడీ టీచర్ అనిత పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఈఓ-2 వేల్పుల శ్రీనివాసులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

**--37 ఏళ్ల పాటు విద్యారంగానికి విశిష్ట సేవలు**

**--ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం**





**గాలివీడు, నవంబర్ 11:** గాలివీడు మండల విద్యాశాఖలో ఎంఈఓ-2గా విధులు నిర్వహించిన వేల్పుల శ్రీనివాసులు పదవీ విరమణ సందర్భంగా బుధవారం ఎస్.కె. ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 37 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ విద్యారంగానికి విశిష్ట సేవలందించిన ఆయనను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి 1పి. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎన్‌టీఏ అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. వేల్పుల శ్రీనివాసులు తన 37 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, అనంతరం విద్యాశాఖలో వివిధ బాధ్యతలు చేపట్టి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, సమస్యల పరిష్కారంలో సహకరిస్తూ అందరి అభిమానాన్ని, మన్ననలను పొందారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనేది విధుల నుంచి మాత్రమేనని, విద్యారంగానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు.అనంతరం వేల్పుల శ్రీనివాసులును శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో ఆయన ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాయచోటి డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఎంఈఓ చక్రే నాయక్ , మండల టీడీపీ అధ్యక్షులు హేమకుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ రియాజ్, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పోరుకు జనసేన సమరశంఖం

## ఎటపాక మండలంలోని 21 పంచాయతీల్లోనూ పోటీకి సై

## మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్

## రాయనపేటలో ఉత్సాహంగా సాగిన జనసేన మండల కమిటీ సమావేశం





**ఎటపాక, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):** రాబోయే గ్రామ పంచాయతీ సమరంలో ప్రజా పక్షాన నిలిచి జనసేన జెండాను రెపరెపలాడించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ పిలుపునిచ్చారు. పోలవరం జిల్లా, ఎటపాక మండలం రాయనపేట గ్రామంలో పంచాయతీ ఎన్నికల కార్యాచరణ, వ్యూహాలపై చర్చించేందుకు బుధవారం జనసేన పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మారాసు గంగాధర్ మాట్లాడుతూ, ఎటపాక మండల పరిధిలోని మొత్తం 21 గ్రామ పంచాయతీల్లోనూ జనసేన పార్టీ ఒంటిచేత్తో పోటీకి దిగేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మౌలిక వసతులు, సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం పోరాడుతోందని, పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమ ఎజెండాను గడపగడపకూ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. పంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా నాయకులు, జనసైనికులు, వీరమహిళలు సమన్వయంతో ఐక్యంగా పనిచేసి ప్రజా మద్దతు కూడగట్టాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జనసేన ముఖ్య నాయకులు కొమ్ము వెంకటేష్, మోల సతీష్, గోవింద్ వెంకట్, రాపోలు కుమార్, గొడేటి నాగరాజు, గదల ప్రవీణ్, మందా సాయి, శ్రీను, కన్నయ్య, శ్రీకాంత్, సింబా, సాయికుమార్, కోటేష్, ధర్మరాజు, వెంకటేశ్వర్లు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలు బడిలో ఉండాలి.. పత్తి చేలలో కాదు! చైల్డ్ లేబర్‌పై ప్రత్యేక తనిఖీలు: 34 మంది బాలకార్మికులకు విముక్తి






**కౌతాళం,నవంబర్ 11 ప్రజా జ్యోతి** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా ఆదోని డివిజన్ పరిధిలోని కౌతాళం మండలం ఏరిగేరి గ్రామం వద్ద బుధవారం నవంబర్ 11 పోలీసులు, కోనేరు స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పత్తి చేలలో పనులకు వెళ్తున్న 34 మంది పిల్లలను అధికారులు గుర్తించి, వారిని చైల్డ్ లేబర్ నుండి విముక్తి చేశారు. అనంతరం వారి తల్లిదండ్రులను పిలిపించి పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా కౌతాళం సి.ఐ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తును పాడుచేస్తూ వారిని పనులకు పంపించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. "పిల్లలు పాఠశాలల్లో చదువుకోవాలి కానీ, పత్తి చేలలో కూలి పనులకు వెళ్లకూడదు. ఎవరైనా మైనర్ పిల్లలను పనుల్లో పెట్టుకుంటే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. ప్రతి బాలబాలికకు విద్యా హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

**ఆటో డ్రైవర్లకు హెచ్చరిక:**

ఇదే తనిఖీల్లో భాగంగా విద్యార్థులను, ప్రయాణికులను పరిమితికి మించి ఆటోల్లో ఎక్కించుకుని వెళ్తున్న వాహనదారులపై సి.ఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే మోటార్ వాహన చట్టం కింద కఠిన చర్యలు ఉంటాయని, ఆటో లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సోమ్లా నాయక్, మధుసూదన్ మరియు కోనేరు సంస్థ ప్రతినిధులు ఈరన్న, సవరయ్య, సురేంద్ర, వలి తదితరులు పాల్గొన్నారు.

"బాల్యం పనుల కోసం కాదు.. బంగారు భవిష్యత్తు కోసం!"

# విద్యతోనే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యం

## కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రంథాలయం ఏర్పాటు.ఉద్యోగులు పుస్తకాలు విరాళంగా అందించాలి



**బాపట్ల నవంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యతోనే వ్యక్తిగత జీవితాల్లోనే కాకుండా సమాజంలోనూ ఆర్థిక, సామాజిక మార్పులు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరూ పఠనాసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధవారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్, ఇన్‌చార్జి డీఆర్వో లవన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ విద్యారంగ అభివృద్ధికి అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మత సామరస్యం, లౌకిక భావాలతో దేశ ఐక్యతకు ఆయన కృషి చేశారని కొనియాడారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా మత్స్యకార కుటుంబాల్లో విద్యాభ్యాసం మధ్యలోనే నిలిచిపోకుండా ఉన్నత చదువులకు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.విద్య, విజ్ఞానాభివృద్ధిలో పుస్తకాల పాత్ర కీలకమని పేర్కొంటూ కలెక్టరేట్‌లో ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నాలుగు పుస్తక ర్యాక్‌లతో ఈ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. కలెక్టర్ స్వయంగా ఐదు పుస్తకాలను అందజేసి గ్రంథాలయంలో ఉంచారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కనీసం ఒక మంచి పుస్తకాన్ని స్వచ్ఛందంగా విరాళంగా అందించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం, సర్వీస్ నిబంధనలు, పరిపాలన, వ్యక్తిత్వ వికాసం, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రంథాలయ నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఇన్‌చార్జి డీఆర్వోను ఆదేశించారు. కార్యక్రమంలో సీపీఓ షాలేమురాజు మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగానికి పటిష్టమైన పునాదులు వేశారని, ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు అభివృద్ధికి విశేష కృషి చేశారని వివరించారు. ఐఐటీలు, యూజీసీ వంటి విద్యాసంస్థల ఏర్పాటులో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు షఫీ, మైనార్టీ సంక్షేమ శాఖ సిబ్బంది పఠాన్ షమీర్ ఖాన్, ఉర్దూ అకాడమీ ప్రతినిధులు సయ్యద్ షమీమ్ బేగం, ఇతర కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

**పెదప్రోలులో వన మహోత్సవం. ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం**



**బాపట్ల నవంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)**కృష్ణా జిల్లా పెదప్రోలు గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ముగింపు సందర్భంగా వన మహోత్సవం నిర్వహించిన విద్యార్థులు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జామ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. శ్రీలత మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా నేల స్వభావాన్ని గుర్తించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన పండ్ల పంటలను సాగు చేయాలని సూచించారు అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జయంత్ రాయ్, శశాంక్ ప్రతిజ్ఞ చేయించారు. గత ఆరు రోజులుగా నిర్వహించిన కార్యక్రమాలను విద్యార్థిని గాయత్రి వివరించారు. శిబిరాధికారి డాక్టర్ వి. శ్రీలత మైక్రోప్లాస్టిక్ కాలుష్యంతో కలిగే అనర్థాలను వివరించగా, ప్రగతిశీల రైతు రామకృష్ణ రసాయన ఎరువుల మితిమీరిన వినియోగం వల్ల వ్యవసాయంపై పడే ప్రభావాలను తెలియజేశారు. ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ బి. నవీన్ సమతుల్య ఎరువుల వినియోగం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు డాక్టర్ ఎ. లలిత, డాక్టర్ సలాం బహుమతులు అందజేశారు. శిబిర నిర్వహణకు సహకరించిన రైతు రామకృష్ణను విద్యార్థులు, అధ్యాపకులు సత్కరించారు. అధ్యాపకులు, విద్యార్థులు, రైతుల భాగస్వామ్యంతో శిబిరం విజయవంతంగా ముగిసింది.

## అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నరసంహాను పరామర్శించిన ప్రజాసంఘాలు



**కోవెలకుంట్ల:నవంబర్=11 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలోని దాసరీ వీధి లో నివాసం ఉంటున్న ప్రజా సంఘాల నాయకుడు మరియు టీవీ ఎలక్ట్రానిక్ షాప్స్ జిల్లా యూనియన్ నాయకులు నరసింహకు అనారోగ్య సమస్య కారణంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు తన స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు ఎం కరీం భాషా, ఎం సుధాకర్, మాజీ ఎంపీపీ పెద్దయ్య, వడ్డే సుబ్బరాయుడు, బందెల ఓబులేసు ,అప్ప పోగుల వెంకటసుబ్బయ్య, కత్తి ఓబులేసు, రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, ఆర్టీసీ కండక్టర్ బాలయ్య, యువజన నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గెలుపు.. అభివృద్ధికి మరో ముందడుగు....!

**ఎంపీటీసీ--2 బడేఘర్ అబ్దుల్ సుబాన్‌కు కూటమి నాయకుల ఘన సన్మానం**



**హోళగుంద, నవంబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన ఎంపీటీసీ--2 బడేఘర్ అబ్దుల్ సుబాన్‌ను కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ విజయం ఒక వ్యక్తి గెలుపు మాత్రమే కాదని,ప్రజల ఆకాంక్షలకు, నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రాంత అభివృద్ధికి అబ్దుల్ సుబాన్ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ, గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో కూటమి నాయకులు బీజేపీ ప్రసాద్, చిదానంద, జొన్ని వీరేష్, మహేష్, ఉలిగన్న, జయ గౌడ, బిశ్వాస్, కృష్ణ తదితరులు పాల్గొని అబ్దుల్ సుబాన్‌కు అభినందనలు తెలిపారు.

## కర్నూలు జెడ్పీ చైర్మన్ పదవి చూడి ఉలిగయ్యకే ఇవ్వాలి!

**:-టీడీపీ అధిష్ఠానం సముచిత నిర్ణయం తీసుకోవాలి..**

**బదినేహాల్ సొసైటీ చైర్మన్ బోయ మారెప్ప డిమాండ్**





**కౌతాళం,నవంబర్ 11 ప్రజా జ్యోతి** కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని చూడి ఉలిగయ్యకు కేటాయించాలని బదినేహాల్ సొసైటీ చైర్మన్ బోయ మారెప్ప టీడీపీ అధిష్ఠానాన్ని కోరారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న చూడి ఉలిగయ్యకు జెడ్పీ చైర్మన్ పదవి ఇవ్వడం సముచితమని ఆయన అభిప్రాయపడ్డారు.పార్టీ బలోపేతం కోసం పనిచేసే నాయకులను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత అధిష్ఠానంపై ఉందని బోయ మారెప్ప పేర్కొన్నారు. చూడి ఉలిగయ్యకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి దక్కితే పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.పార్టీ నాయకత్వం ఆయన సేవలను, కృషిని పరిగణనలోకి తీసుకొని సముచితమైన నిర్ణయం తీసుకోవాలని బోయ మారెప్ప విజ్ఞప్తి చేశారు.చూడి ఉలిగయ్యకు జెడ్పీ చైర్మన్ పదవి ఇవ్వాలి.. ఇదే మా ఆకాంక్ష అని బోయ మారెప్ప స్పష్టం చేశారు.

## అందరి సహకారంతో సాలూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తాం చైర్పర్సన్ విజయ కుమారి



**ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు** సాలూరు మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ అధికారులు సహాయ సహకారముతో అభివృద్ధి చేసి అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తామని సాలూరు మున్సిపల్ చైర్ పర్సన్ జి విజయ్ కుమారి అన్నారు బుధవారం ఉదయం తన నివాస గృహం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ సాలూరు మున్సిపాలిటీ జనసేన పార్టీకు బి ఫారం ఇవ్వడం జరిగిందని జనసేన కార్యకర్తలు కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బంజిదేవ్ జనసేన నాయకులు జజ్జపు ఈశ్వరరావు సూరిబాబు జనసేన సమన్వయకర్త జిటి నాయుడు సహాయ సహకారముతో వార్డుల్లో ప్రచారం చేసి నా విజయానికి కృషి చేశారని 32 వార్డుల్లో ప్రజలు ఆదరించి గెలిపించారని వారి అందరికీ రుణపడి ఉంటానని అన్నారు

# స్థానిక ఎన్నికల్లో అధికార కూటమి అక్రమాలను ఖండిస్తూ కళ్లకు గంతలు కట్టుకొని సిపిఐ, సిపిఎం నిరసన

## ప్రభుత్వ వ్యవస్థల దుర్వినియోగం

## బరితెగించిన రిగ్గింగ్.. ఇదేనా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం?



**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వం సాగించిన అక్రమాలు, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను నిరసిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని వెంటనే ఆయన రాజీనామా చేయాలని సిపిఐ రాష్ట్ర పిలుపు మేరకు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన బుధవారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో కళ్ళకు నల్ల రెబ్బలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు వీరభద్ర స్వామి, సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ ప్రక్రియలో డి ఎస్ పి, కసాపురం సిఐ, ఎస్ ఐ కూటమి ప్రభుత్వానికి నిక్షిప్తపద్దంగా పనిచేశారని దుయబడ్డారు. మా పార్టీ వాళ్లు నామినేషన్ వెయ్యడానికి పోతే పోలీసులు సమక్షంలోనే కూటమి నాయకులు పత్రాలు చించివెయ్యడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల పట్ల వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చగా మారిందని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష అభ్యర్థులపై దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడడం, విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీ చేయడం, బరితెగించి రిగ్గింగ్‌కు పాల్పడడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను కాలరాయడ మేనని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడా ల్సిన పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంద న్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఎన్నికల యంత్రాంగం అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గడం ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారిందని విమర్శించారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం అంటే ప్రజల భాగస్వామ్యంతో, స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగే ఎన్నికల ద్వారా స్థానిక పాలనను ప్రజలే నిర్ణయించుకోవడం. కానీ నేడు అధికార కూటమి సాగిస్తున్న అక్రమాలు, దౌర్జన్యాలు, ప్రలోభాలు గ్రామ స్వరాజ్య స్ఫూర్తికే విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహా స్యం చేసే ఇటువంటి చర్య లను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించా లని పిలుపునిచ్చారు. ఎన్నికల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల ని, భవిష్యత్తులో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు, కార్యదర్శులు దాసరి శ్రీనివాసులు, ఈశ్వరయ్య, సిపిఐ నాయకులు మల్లయ్య, ప్రసాదు, ప్రజానాట్యమండలి నాయకులు కుల్లాయప్ప, అమర్ భాష, ఏఐవైఎఫ్ నాయకుడు నందు, ఆటో యూనియన్ నాయకులు అంజి, నరేష్, సిపిఎం కార్యదర్శులు సాకే నాగరాజు, సురేంద్ర, పట్టణ కమిటీ సభ్యులు, హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# షేక్ సాధిఖ కు జెడ్పీ చైర్మన్ పీఠం కేటాయించాలి

### ముస్లిం మైనార్టీలకు రాజకీయాల్లో సమచిత స్థానం కల్పించాలి

### -----ముస్లిం మైనార్టీ నాయకులు



**హొళగుంద, నవంబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్ -** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా దేవనకొండ తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి గా విజయం సాధించిన షేక్ సాధిఖ కు కర్నూలు జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాన్ని కేటాయించాలని ఎంపీటీసీ 2, టీడీపీ,కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బడేఘర్ అబ్దుల్ సుబాన్, అహలే హదీస్ ముస్లిం కమిటీ అధ్యక్షులు ఎం ఎం సాదిక్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నాయకులు పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీలు మాట్లాడుతూ రాజకీయాల్లో మైనారిటీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించినప్పుడే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. టీడీపీ విజయానికి, కూటమి బలోపేతానికి మైనారిటీ వర్గాలు తమ వంతు సహకారం అందిస్తున్నాయని, అలాంటి వర్గాలకు కీలక పదవుల్లో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో షేక్ సాధిఖకు జెడ్పీ చైర్మన్ పదవి కేటాయించడం ద్వారా ముస్లిం మైనారిటీలకు తగిన రాజకీయ గౌరవం లభిస్తుందని తెలిపారు. మైనారిటీల ఆకాంక్షలను గుర్తించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, షేక్ సాధిఖకు జెడ్పీ చైర్మన్ పదవి కేటాయించే దిశగా నిర్ణయం తీసుకోవాలని ముస్లిం మైనారిటీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 లక్షల ముస్లిం మైనార్టీ జనాభా ఉన్న గత వైసీపీ ప్రభుత్వం జిల్లాలో ముస్లిం మైనార్టీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించలేదని ప్రస్తుతం దేవనకొండ జడ్పిటిసిగా భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ సాధిఖ కు జడ్పీ చైర్మన్ పదవి ఇస్తే ముస్లిం మైనార్టీలకు న్యాయం చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు వలి, ఎస్ఎంసి చైర్మన్ శాలి షబ్బీర్,మైనార్టీ సీనియర్ నాయకులు ఆదం, ఖాదర్, సుబాన్, యూసుఫ్, షాలిమహబూబ్ బాషా వలి బాషా, సద్దాం, అతవుల్ల, జబ్బార్,జఫ్రుల్ల, ఫరూక్ ఇర్ఫాన్, మహమ్మద్, ఉస్మాన్, మసూద్, తాహెర్, అబూబక్కర్, సుమామ, ముస్లిం మైనార్టీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఆరోపణలు అర్థరహితం

## - వసూళ్ల ఆరోపణలు నిరూపిస్తే 39 మంది కూటమి కౌన్సిలర్ల రాజీనామాలకు సిద్ధం

## - 26వ వార్డు కౌన్సిలర్ షేక్ జహంగీర్ భాష



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కౌన్సిలర్ల నుంచి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి రూ.20 నుంచి 25 లక్షల వరకు వసూలు చేశారంటూ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి చేసిన ఆరోపణలు అర్థరహితమని 26వ వార్డు కౌన్సిలర్ షేక్ జహంగీర్ భాష అన్నారు. బుధవారం స్థానిక సిద్ధవటం రోడ్డులోని మసీదు రూముల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తయినప్పటికీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం కూడా జరగకముందే ఇలాంటి ఆరోపణలు చేయడం వైసీపీ నైతిక ఓటమికి నిదర్శనమన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను గుర్తు చేసుకోవాలని, అప్పటి పరిస్థితులను విస్మరించి ప్రస్తుతం టీడీపీ నాయకత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. నిజాయితీ, చిత్తశుద్ధితో రాజకీయాలు చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న మంచూరు సూర్యనారాయణ రెడ్డిపై ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. ఒక స్వతంత్ర కౌన్సిలర్ మినహా మిగిలిన 39 మంది కూటమి కౌన్సిలర్లు ఉన్నారని, వారిలో ఏ ఒక్కరి నుంచైనా డబ్బులు వసూలు చేసినట్లు నిరూపిస్తే 39 మంది కౌన్సిలర్లు రాజీనామా చేసి తిరిగి ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని సవాల్ విసిరారు. ఆరోపణలు నిరూపించలేకపోతే ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణల పేరుతో ప్రజల్లో గందరగోళం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలన్న వైసీపీ ప్రయత్నాలు ఇక సాగవన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి నాయకత్వంలో బద్వేల్ మున్సిపాలిటీని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గత వైసీపీ పాలనలో మున్సిపాలిటీకి వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకుండా, అభివృద్ధి పనులు చేపట్టడంలో విఫలమైన నాయకులు తమపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ సమావేశంలో అట్లూరు మండల సీనియర్ నాయకులు కొత్తపు మునిరెడ్డి, గోపవరం మండల బీజేపీ సీనియర్ నాయకులు కలవాయి సుధాకర్ రెడ్డి, గోపవరం మండల టీడీపీ సీనియర్ నాయకులు పిట్టు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

**రూ.4,15,000/- విలువైన నాలుగు మోటార్ సైకిళ్లు, వ్యవసాయ పరికరాలు స్వాధీనం**



**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుంతకల్లు డీఎస్పీ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యం లో గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి. శ్రీధర్ పర్యవేక్షణలో ముగ్గురు మోటార్ సైకిల్ దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.4,15,000/- విలువైన నాలుగు మోటార్ సైకిళ్లు మరియు వ్యవసాయ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. గుంతకల్లు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల సమయంలో అనుమానా స్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు మోటార్ సైకిళు మరియు వ్యవసాయ పరికరాల దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి దొంగిలించబడిన నాలుగు మోటార్ సైకిళ్లు, వ్యవసాయ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి మొత్తం విలువ సుమారు రూ.4,15,000/-గా అంచ నా వేయబడింది.

**అరెస్టయిన నిందితుల వివరాలు**

షేక్ రియాజ్ -- బళ్లారి, కర్ణాటక రాష్ట్రం, నందీషా -- రూపనగుడి రోడ్డు, బళ్లారి టౌన్, హరిజన రాముడు, అగసనూరు గ్రామం, కోసిగి మండలం, కర్నూలు జిల్లా నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వాహనాలు మరియు వ్యవసాయ పరికరాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు కె. సురేష్ బాబు, గౌస్ బాషా మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆజాద్ స్ఫూర్తితో విద్యావికాసం.. 'ఉత్తమ ఉర్దూ టీచర్'గా శంషాద్ బేగం కు సన్మానం

**బిఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి**



**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ని స్థానిక హనుమేష్ నగర్‌లోని అబుల్ కలాం ఆజాద్ పురపాలక ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో బుధవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళు లర్పిం చారు. దేశ విద్యావ్యవస్థకు ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శంషాద్ బేగం ని జనవిజ్ఞాన వేదిక సభ్యులు "ఉత్తమ ఉర్దూ టీచర్" అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు వి.గంగ రాజు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జాబిల్లి చాంద్ బాషా పాల్గొని ప్రసంగించారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యా రాయులు తహిరబేగం, వాలంటరీ కసిఫా, స్కూల్ ఆయా రజియా మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లక్ష్య సాధనే ధ్యేయంగా చదవాలి

## ఎస్ఎల్‌వో శాంతకుమారి

**పదో తరగతి నుంచే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు**

**సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ-1 పరీక్షల పరిశీలన**



**ఎటపాక, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత ఫలితాలు సాధించాలని, లక్ష్య నిర్దేశంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న విజయాలు సాధించవచ్చని పాఠశాల స్థాయి పరిశీలకురాలు (స్కూల్ లెవల్ అబ్జర్వర్ - ఎస్ఎల్‌వో) శాంతకుమారి పిలుపునిచ్చారు. బుధవారం ఎటపాక మండలం సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రథమ సంకలన మూల్యాంకన (ఎస్ఏ-1) పరీక్షలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరు, గదుల్లో విద్యార్థుల ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పలు విలువైన సూచనలు చేశారు. "వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రణాళికాబద్ధంగా చదువుతూ ప్రతి పాఠ్యాంశంపై సంపూర్ణ పట్టు సాధించాలి. ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి" అని ఆమె సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతుల ద్వారా బోధించాలని ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొందూరు మండలంలో పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు

**29 పంచాయతీలు.. 298 వార్డులు.. 314 పోలింగ్ స్టేషన్లు**

**- 13 నామినేషన్ కేంద్రాల ఏర్పాటు**

**- ఈ నెల 13న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల**

**- నవంబర్ 18,19,20 తేదీలలో నామినేషన్ స్వీకరణ**

**- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం 29 గ్రామ పంచాయతీలు, 298 వార్డులు ఉండగా.. వీటి పరిధిలో 314 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు . ఈ నెల 13న పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన వివరాలను ఆయన వెల్లడించారు.

**13 కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ**

పొందూరు మండలంలో మొత్తం 13 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 18,19,20 తేదీలలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోవచ్చునని తెలిపారు.గోరింట, రాపాక, ధర్మపురం, లోలుగు, పొందూరు, నందివాడ, తండ్యాం, బాణం, పెనుబర్తి, కింతలి, మొదలవలస తోలాపి, తాడివలస గ్రామాల్లో నామినేషన్లను స్వీకరించనున్న ట్లు తెలిపారు. అభ్యర్థులు ఆయా కేంద్రాల్లో తమ నామినేషన్లను దాఖలు చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు.

**ఎన్నికల నిర్వహణకు అధికారుల నియామకం**

ఎన్నికల విధుల నిర్వహణ కోసం 13 మంది స్టేజ్-1 అధికారులు (ఆర్వోలు), 29 మంది స్టేజ్-2 అధికారులు (ఏఆర్వోలు) నియమించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవి ధంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి 13 రూట్లను గుర్తిం చారు. మొత్తం ఐదు జోన్లుగా విభజించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు.రెండవ దశలో నవంబర్ 29న ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.నోటిఫికేషన్ విడుదలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలోఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఓ లు దుంపల అప్పన్న , పొందూరు సింహాచలం పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు పారమ్మకొండకు పర్యాటక కళ తీసుకొస్తాం

**స్కై స్లీపింగ్, నైట్ క్యాంపింగ్‌తో ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దుతామన్న కలెక్టర్**

**తేల్లవారుజామున ట్రెక్కింగ్ చేసిన జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి**



పాచిపెంట మండలం పారమ్మకొండను జిల్లాలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పాచిపెంట మండలం పెద్దచిపురువలస గ్రామ సమీపం లోని ప్రసిద్ధ పార మ్మకొండను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యం తో బుధవారం తెల్లవారుజామున 5 గంటలకే కలెక్టర్ అధికారులతో కలిసి ట్రెక్కింగ్ చేస్తూ కొండపైకి చేరుకున్నారు. ముందుగా కొండపై కొలువుదీరిన పారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కొండపై ఉన్న ప్రకృతి అందాలను, పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రాంతాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారమ్మకొండను ఆధ్యాత్మిక, ప్రకృతి, విహార, హెల్త్ టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. పర్యాటకు లను ఆకర్షించేలా కొండపై రాత్రి వేళ బస చేసేం దుకు స్కై స్లీపింగ్, నైట్ క్యాంపింగ్ సదుపాయాల ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాబోయే కార్తీక పౌర్ణమి నుంచి టెంట్లలో రాత్రి విడిది చేసే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ట్లు పేర్కొన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం తాగు నీరు, టెంట్లు, ఇతర మౌలిక వసతులను కల్పించ నున్నట్లు తెలిపారు. పారమ్మకొండ అభివృద్ధిలో స్థానిక సంస్థలు, దాతలను భాగస్వాములుగా చేస్తు న్నామని, ఇప్పటికే సుమారు రూ.6 లక్షల వరకు విరాళాలు ప్రకటించారని కలెక్టర్ వెల్లడించారు. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చె

## సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు జీవ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలి

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి -- నవంబర్ 11 కడప:** ఏరువాక కేంద్రం కడప, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కడప జిల్లా ఖాజీపేట మండలం తవరిపల్లి గ్రామంలో క్షేత్రాన్ని కాపాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సమతుల్య ఎరువుల వినియోగం, భూసార పరిరక్షణ, జీవ ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నేల పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో అందించాలని సూచించారు. రసాయన ఎరువులను విచక్షణారహితంగా వినియోగించకూ డదని తెలిపారు. రసాయన ఎరువులతో పాటు పశువుల ఎరువు, సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులను వినియోగించ డం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు జీవ ఎరువుల వాడకంతో భూమిలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి, పంటలకు అవసరమైన పోషకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీనివల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు.రైతులు శాస్త్రీయ




సాగు పద్ధతులను పాటిస్తూ భూసారాన్ని కాపాడుకోవాలని, పర్యావరణానికి మేలు చేసే వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా నిర్వాహకులు ఎం. ప్రకాష్, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు జెడ్పీ చైర్మన్ పదవి చూడి ఉలిగయ్యకే ఇవ్వాలి

**టీడీపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాలి...**

**ఏపీవీబీఎస్ కౌతాళం మండల కార్యదర్శి బోయ మల్లయ్య వ్యాఖ్యలు**




**కౌతాళం, నవంబర్, 11 ప్రజా జ్యోతి** కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పీఠంపై చూడి ఉలిగయ్య పేరు పరిశీలించాలి! కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని చూడి ఉలిగయ్యకు కేటాయించే అంశాన్ని టీడీపీ అధిష్ఠానం సానుకూలంగా పరిశీలించాలని ఏపీవీబీఎస్ కౌతాళం మండల కార్యదర్శి బోయ మల్లయ్య కోరారు.

**పార్టీ కోసం పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు కల్పించాలి!**

పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలో కృషి చేసే నాయకులకు ఉన్నత పదవుల్లో అవకాశం కల్పించాలని బోయ మల్లయ్య పేర్కొన్నారు నాయకుల సేవలను గుర్తించి సముచిత ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ శ్రేణులకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.

**సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి!**

జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల ఆకాంక్షలను, నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పదవుల కేటాయింపులో సముచిత ప్రాధాన్యత కల్పించాలని కోరారు. చూడి ఉలిగయ్యకు జెడ్పీ చైర్మన్ పదవి కల్పించే అంశంపై పార్టీ రాష్ట్ర నాయకత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

**అధిష్ఠానం సానుకూలంగా స్పందించాలి!**

కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి సంబంధించి చూడి ఉలిగయ్య పేరును పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని బోయ మల్లయ్య కోరారు.

మా విజ్ఞప్తి ఒక్కటే!

**చూడి ఉలిగయ్యకు జెడ్పీ చైర్మన్ పదవి కల్పించాలి!**

--- బోయ మల్లయ్య ఏపీవీబీఎస్ కౌతాళం మండల కార్యదర్శి

## మున్సిపల్ కౌన్సిల్ లో కో ఆప్షన్ సభ్యులుగా మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు అవకాశం కల్పించాలి

**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపల్ కౌన్సిల్ లో కో ఆప్షన్ సభ్యులుగా మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు అవకాశం కల్పించాలని పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత మున్సిపల్ ఎలక్షన్లో నాయి బ్రాహ్మణులకు పట్టణంలో ఒక కౌన్సిలర్ సీటు కూడా కేటాయించక పోవడంతో నాయి బ్రాహ్మణ లకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి విన్నవించు కోవడం జరిగింది. కావున జరిగిపోయే మున్సిపల్ కౌన్సిల్ లో కో ఆప్షన్ సభ్యులుగా మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ కి అవకాశం కల్పించి, నాయి బ్రాహ్మణు లకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం




**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి మరియు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, గొప్ప స్వాతంత్ర్య సమరయో ధుడు, ప్రముఖ విద్యావేత్త మరియు దార్శనికుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె హనుమంత రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నీలం నారాయణ, డాక్టర్ కే రవిశంకర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాప్తాడు పాఠశాల ఘటనలో గాయపడిన వాల్మీకి గోపికను పరామర్శించినపామిడి సాకే ఓబులేసు, వాల్మీకి అశోక్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** భారతీయ అంబేద్కర్ మిషన్ జాతీయ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు వాల్మీకి గోపాల్ బెంగళూరులోని మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య సేవల కేంద్రం అయిన మణిపాల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వాల్మీకి గోపికను బుధవారం పరామర్శించారు. జరిగిన సంఘటనను వారి తల్లిదండ్రులను, రాప్తాడు ఎంఈఓ కుళ్లాయప్పను అడిగి తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులకు మనోధైర్యం నింపారు.అనంతపురం జిల్లా రాప్తాడు పాఠశాలలో చోటుచేసుకున్న ఉన్మాది దాడి ఘటనను తెలుగుదేశం పార్టీ నాయకులు పామిడి సాకే ఓబులేసు, తెలుగుదేశం నాయకులు వాల్మీకి అశోక్ వాల్మీకి ధర్మ సమాజ్ నాయకుడు వాల్మీకి గోపాల్ తీవ్రంగా ఖండించారు. తరగతి గదిలోకి చొరబడిన ఉన్మాది విద్యార్థినిపై రంపంతో దాడి చేయడంతో పాటు,అడొచ్చిన మరో విద్యార్థినిపై కూడా దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో విద్యార్థులు, ఉపాధ్యా యులు భయాందోళనలకు గురై కన్నీళ్లు పెట్టుకోవడం హృదయవిదారకమని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ద్వారా గట్టి చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో బెంగళూరు వాల్మీకి ధర్మ సమాజ్ నాయకులు మరియు జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలి: మెయిన్ బజార్‌లో వెలగని వీధి దీపాలు



**(ప్రజా జ్యోతి న్యూస్) ప్యాపిలి: నవంబర్ 11** ప్యాపిలి పట్టణంలోని మెయిన్ బజార్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో బజార్ మొత్తం చీకటిమయంగా మారుతోంది. వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొత్త సర్పంచ్ వచ్చేంతవరకు వీధి దీపాలు వెలుగుతాయో లేదో చూడాల్సిందేనని స్థానికులు అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జూనియర్ కళాశాల లో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



**ప్రజా జ్యోతి న్యూస్ నవంబర్ 11 ప్యాపిలి,** ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను కళాశాల లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చీఫ్ ప్రోగ్రాం ఆఫీసర్ నవీన పాటి మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మరియు దార్శనికుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి ని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుం టామని తెలిపారు మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ లో ప్రతి ఒక్కరికీ విద్య అందాలనే గొప్ప ఆశయంతో అనేక విద్యా సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు. ఆయన కృషి ఫలితంగానే దేశంలో విద్యా రంగానికి విశేష ప్రాధాన్యత లభించిందని పేర్కొన్నారు. విద్య అనేది కేవలం ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక బాధ్యతకు, దేశాభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా నేటి విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నవీన పాటి అధ్యాపకులు అనంతమ్మ, ముస్తాక్, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, వెంకటరమణ, ఓబులేసు, మురళి మోహన్ గౌడ్, శంకరయ్య, మంజునాథ్, వన్నూర్ మరియు వాలంటీర్స్

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యం.. స్వగ్రామానికి స్వచ్ఛమైన తాగునీటి భరోసా

- సొంత నిధులతో మినరల్ ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసిన స్వామి శ్రీనివాసానంద సరస్వతీ
- వాంద్రంగి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు శ్రీనివాసానంద ముందడుగు
- ప్రభుత్వాల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో మినరల్ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు





**జి సిగడాం , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ.. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని గుర్తించి, ప్రభుత్వాల సహాయం కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతో 4 లక్షల రూపాయలతో మినరల్ ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి సేవా హృదయాన్ని చాటుకున్నారు. జి.సిగడం మండలం వాంద్రంగి గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో స్వామీజీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మినరల్ ఆర్ఓ ప్లాంట్‌ను బుధవారం ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

### కలుషిత నీటితో అనారోగ్య సమస్యలు తలెత్తకూడదనే..

ప్రస్తుత రోజుల్లో కలుషిత తాగునీటి కారణంగా ప్రజలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని స్వామీజీ భావించారు. తన స్వగ్రామమైన వాంద్రంగిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆలోచనతో సొంత నిధులతో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.

### గత అనుభవమే సేవా కార్యక్రమానికి స్ఫూర్తి..



గతంలో ఎన్ఏసీఎల్ పరిశ్రమ కారణంగా కృష్ణాపురం గ్రామంలో తాగునీరు కలుషితమై ప్రజలు కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారనే అంశంపై స్వామీజీ పోరాటం చేశారు. ఆ అనుభవం ప్రజల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపేలా చేసింది. తన స్వగ్రామమైన వాంద్రంగి ప్రజలు సైతం కలుషిత నీటితో ఇబ్బందులు పడకూడదనే తపనతో ఈ సేవా కార్యక్రమానికి పూనుకున్నారు.

### ప్రతి గ్రామానికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలి..

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్వామీజీ కోరుతున్నారు. ప్రతి గ్రామంలోనూ మినరల్ ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పద్మశాలి భవన నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**జిల్లా, మండల కేంద్రాల్లోనూ పద్మశాలీల ఆత్మగౌరవ భవనాలకు స్థలాలు, నిధులు కేటాయించాలి**

**జీవో నంబర్ 14ను రద్దు చేయాలి.. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు**



**మంచిర్యాల :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని కోకాపేటలో రాష్ట్ర పద్మశాలి సంఘానికి 2018 సంవత్సరంలో 2.5 ఎకరాల భూమిని కేటాయించగా, తాజాగా పద్మశాలి భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచిర్యాల జిల్లా భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన పద్మశాలి సంఘం సమావేశంలో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని 29 జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లోనూ పద్మశాలీల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించి, భవన నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమావేశం ద్వారా కోరారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 14ను వెంటనే ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. బీసీలకు, ముఖ్యంగా పద్మశాలీలకు సంబంధించిన ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం ఉండేలా ఈ జీవో ఉందని పేర్కొంటూ, దానిని రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నియమించే వివిధ కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్ పదవుల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 శాతం జనాభా కలిగిన పద్మశాలీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. పద్మశాలీలు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని, రాజకీయాలకు అతీతంగా సంఘటితమై తమ హక్కులను సాధించుకోవాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "జై పద్మశాలి.. జై బీసీ.. జై మార్కండేయ.. పద్మశాలీలారా రాజకీయాలకు అతీతంగా ఏకం కండి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజ్జెల్లి వెంకటయ్యతో పాటు జంజీరాల నారాయణ, అశోక్, వేముల చిప్ప రామస్వామి, ఆడిచర్ల రాజేశం, పరిష శ్రీనివాస్, రాందాస్, బొద్దున బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల లో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



**ప్రజా జ్యోతి న్యూస్ నవంబర్ 11 ప్యాపిలి,** ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను కళాశాల లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చీఫ్ ప్రోగ్రాం ఆఫీసర్ నవీన పాటి మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మరియు దార్శనికుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటా మని తెలిపారు మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ లో ప్రతి ఒక్కరికీ విద్య అందాలనే గొప్ప ఆశయంతో అనేక విద్యా సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు. ఆయన కృషి ఫలితంగానే దేశంలో విద్యా రంగానికి విశేష ప్రాధాన్యత లభించిందని పేర్కొన్నారు. విద్య అనేది కేవలం ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక బాధ్యతకు, దేశాభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా నేటి విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు నవీన పాటి అధ్యాపకులుంకటరమణ, ఓబులేసు, మురళి మోహన్ గౌడ్, శంకరయ్య, మంజునాథ్, వన్నూర్ మరియు చీఫ్ వాలంటీర్స్

## శంఖవరం సర్పంచ్ బరిలో మాజీ జడ్పీటీసీ పర్వత సత్యవేణి

**మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ సతీమణిగా రాజకీయ నేపథ్యం..**

**కూటమి అభ్యర్థిగా ఎన్నికల ప్రచారం ప్రారంభం**



**శంఖవరం: నవంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శంఖవరం గ్రామంలో ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ పదవికి కూటమి అభ్యర్థిగా మాజీ జడ్పీటీసీ పర్వత సత్యవేణి పోటీ చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ సతీమణి అయిన ఆమె రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. ఈ సందర్భంగా సగర్ల కాలనీలోని రామాలయం సెంటర్ నుంచి ఆమె ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ పాల్గొని, శంఖవరం గ్రామంలోని సగర్ల శ్మశానవాటికకు వెళ్లే రహదారిని పరిశీలించారు. ఈ రహదారి సమస్యను పరిష్కరించి, నూతన రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రచారం ప్రారంభంతో గ్రామంలో రాజకీయ వాతావరణం నెలకొంది. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఎన్నికల చర్చలు ఊపందుకున్నాయి.

## 6వ వార్డులో కొత్త వీధి లైట్ల ఏర్పాటు


**ప్రజలకు మెరుగైన వెలుతురు అందించడమే లక్ష్యం..**

**కౌన్సిలర్ భర్త షేక్ ఫయాజ్**



**ప్రజా జ్యోతి సందికొట్కూరు** సందికొట్కూరు పట్టణంలోని 6వ వార్డులో పాత వీధి దీపాల వెలుతురు సరిపోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కొత్త వీధి లైట్ల ఏర్పాటుకు వార్డు కౌన్సిలర్ భర్త షేక్ ఫయాజ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రజలకు రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు అందించడంతో పాటు, వీధుల్లో చీకటి సమస్యను తగ్గించేందుకు కొత్త లైట్లను ఏర్పాటు చేయిస్తున్నారు. వార్డులోని ప్రజల అవసరాలను గుర్తిస్తూ, స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఆయన చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రాకపోకలు సాగించే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీధి దీపాల ఏర్పాటు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా వార్డులోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని స్థానికంగా పేర్కొంటున్నారు.

# పాలకుల పంచన చేరని సీఈసీ శేషన్!



దేశంలో కొన్నేండ్లుగా ఎన్నికల సంఘం వివాదాస్పదంగా మారిపోయింది. ఇప్పుడైతే బీజేపీకి తాబేదారుగా వ్యవహరిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీకొక పాలసీ, రాష్ట్రానికొక విధానంతో ఈసీ తన స్థాయిని తానే భ్రష్టు పట్టించుకుంటున్నది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అవకతవకల వివాదంతో ఈసీ ఖ్యాతి పతనావస్థకు చేరింది. ఏకంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పైనే ఏతీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. ఆయన రాజీనామా కోరుతూ ఆందోళనలు ఉధృతంగా నడుస్తున్నాయి. కానీ ఈసీకి సంబంధించి ఈనాటి ఈ దుస్థితికి భిన్నమైన చిత్రం ఒకనాడు ఉండేది. వెన్నెముక లేని అధికారులు ఎన్నికలను భ్రష్టు పట్టిస్తున్న ఇలాంటి తరుణంలో సీఈసీ పదవికి వన్నె తెచ్చిన ఒక ప్రజాస్వామిక పరిరక్షకుడి గురించి తెలుసుకోవాల్సిన అవసరమున్నది. ఆయన మరెవరోకాదు, టీఎన్ శేషన్‌గా ప్రఖ్యాతిగాంచిన తిరునల్లై నారాయణ అయ్యర్ శేషన్. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి కృషిని స్మరించుకుందాం. ఐఏఎస్‌అంటే 'అయ్యా.. ఎస్' అని తలూపడం కాదని రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలతో నిష్పక్షపాతంగా, నిర్భయంగా ప్రజల కోసమే పని చేయడం అని నిరూపించిన అధికారులు అరుదు. అందులో కేంద్ర ఎన్నికల సంఘం మాజీ ప్రధాన అధికారి టీఎన్ శేషన్ ముందువరుసలో ఉంటారు. రాజ్యాంగం విలువలను గౌరవిస్తూ అదేబాటలో పయనించారు. ఒత్తిళ్లకు లొంగకుండా సాహసోపేతమైన సంస్కరణలను అమలు చేసి, చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఎన్నికలంటే ఒక తంతు కాదని, అది ఒక గొప్ప బాధ్యత అని భావించి, లోపభూయిష్టమైన విధానాలను రూపుమాపారు. ఆ తర్వాత కాలంలో చాలామంది ఎన్నికల అధికారులకు మార్గదర్శిగా నిలిచారు. శేషన్ గురించి తెలుసుకుంటే అధికారులకు తమ పదవికున్న గొప్పదనం స్పష్టంగా అర్థమవుతుంది.

1990వ దశకం తొలినాళ్లలో కొందరు ఐఏఎస్ అధికారులు రాజకీయ నాయకుల బెదిరింపులకు భయపడి దిక్కుదోచని దశలో ఉన్న రోజులవి. అటువంటి సమయంలో రాజ్యాంగానికి కట్టుబడి ఉద్యోగ ధర్మం నిర్వహించే ఐఏఎస్‌లను ఏ రాజకీయ నాయకులు ఏమీ చేయలేరని నిరూపించారు టీఎన్ శేషన్. ఐఏఎస్‌లు తమ విలువల్ని మరిచినప్పుడు మాత్రమే రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తాల్సి వస్తుందని, విధి నిర్వహణలో నిజాయితీగా పని చేస్తే నిర్భయంగా ఉండొచ్చని తన ఆచరణ ద్వారా చాటిచెప్పారు. ఐఏఎస్ విశిష్టతను అర్థమయ్యేలా చూపెట్టారు. ఎందరో ఐఏఎస్‌లలో ఆత్మైస్థెర్యం, స్ఫూర్తిని నింపారు. కేంద్ర ఎన్నికల సంఘంలో పదో ఎన్నికల ప్రధానాధికారిగా నియమితుడైన ఆయన 1990 డిసెంబర్ 12 నుంచి 1996 డిసెంబర్ 11 వరకు పదవిలో కొనసాగారు. పదవిని స్వీకరించిన తొలినాళ్లలోనే ఎన్నికల విధానంలోని వంద అవకతవకలు, లోపాల్ని గుర్తించారు. ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని భావించారు. బెదిరించి ఓట్లు వేయించుకునే పద్ధతులు, నిబంధనలకు మించి ఖర్చు పెట్టే అభ్యర్థులపై కఠినంగా వ్యవహరించారు.

గూండాయిజంతో పోలింగ్ బూత్‌లను ఆక్రమించడం, అధికారుల పక్షపాత ధోరణి లాంటి అంశాలపై దృష్టి సారించారు. లోపాలను సరిచేయడంలో చాలా కఠినంగా వ్యవహరించారు. అంతేకాదు పారదర్శక ఎన్నికల నిర్వహణలో ఫొటో గుర్తింపు కార్డులు అత్యవసరమని ప్రతిపాదించారు. కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి. తన ప్రతిపాదనకు సరైన ప్రతిస్పందన ప్రభుత్వం నుంచి రాకపోవడంతో ఫొటో గుర్తింపు కార్డులు లేకపోతే ఎన్నికలే నిర్వహించబోనని తేల్చిచెప్పారు. చివరికి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు లోబడి మాత్రమే ఎన్నికలను నిర్వహించారు. శేషన్ పట్టుదల వల్లనే తర్వాతి కాలంలో ఫొటో గుర్తింపు కార్డులు అమల్లోకి వచ్చాయి.

1993లో పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులు తమ ప్రచార వ్యయ వివరాలను సమర్పించకపోవడంతో 1,488 మంది అభ్యర్థుల్ని మూడేండ్ల వరకు పోటీకి అనర్హులుగా ప్రకటించారు శేషన్. సుమారు 40,000 మంది ఆశావహ అభ్యర్థులు సమర్పించిన వివరాలను స్వయంగా పరిశీలించి, తప్పుడు వివరాలిచ్చినందుకు 14,000 మందిని పోటీకి అనర్హులుగా నిర్ధారించారు. తన కఠిన నిర్ణయాల వల్ల, ఎన్నో విమర్శలను ఎదుర్కొన్నారు. అయినా శేషన్ తన సంస్కరణలను కొనసాగించారు. తాను చట్టంలోని కామాలు, ఫుల్‌స్టాప్‌లను కూడా మార్చకుండా అమలు చేశానని అనేవారు. ప్రజాస్వామిక విలువల కోసం పాటుపడిన శేషన్ 2019 నవంబర్ 10న చెన్నైలోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. భౌతికంగా దూరమైనా ఆయన నెలకొల్పిన విలువలు ఎందరో అధికారులకు మార్గదర్శకాలయ్యాయి. శేషన్ బాటలో నడిచిన అధికారులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

# తీరు మారని ట్రంప్

ఇటీవల వెల్లడైన మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు దారుణంగా దెబ్బతిన్నా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహారశైలి మారిన దాఖలా కనబడటం లేదు. ఎప్పటిలాగే పరస్పర విరుద్ధ సంకేతాలు పంపుతూ గందరగోళపరిచేందుకే ఆయన ప్రయత్నిస్తు న్నారు. తమ దాడులవల్ల ఇరాన్ సైనికంగా బలహీనపడిందనీ, ఇక యుద్ధం ముగిసిందనే అనుకుంటున్నానని మంగళవారం ఆయన ప్రకటించారు. ఆ ప్రాంత దేశాలైన ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్ తదితర దేశాల కోరికమేరకే కొత్త దాడులు చేయరాదన్న నిర్ణయం తీసుకున్నామన్నారు.

ఇరాన్ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేశాం గనుక ఇక యుద్ధం అవసరం లేదని విదేశాంగ మంత్రి మార్కో రుబియో కూడా చెప్పారు. వినడానికి బాగానే అనిపించినా ఈ ప్రకటనల్లో ఎక్కడో తేడా ఉందని అందరికీ అర్థమవు తుంది. ఒకపక్క యుద్ధం ఇక ఉండబోదంటూనే ఓడరేవుల దిగ్బంధం కొనసాగిస్తామని ట్రంప్ అంటున్నారు. మాటలవరకూ ఆయన అయోమయం సృష్టిస్తున్నా, చేతలు ఆయనే మిటో చాటుతున్నాయి. ఇప్పటికీ రోజూ హార్మూజ్ జలసంధిలో చమురు నౌకలపై అమెరికా దాడులు చేస్తూనేవుంది. వాటికి జవాబుగా ఇరాన్‌వైపునుంచి ప్రతిఘటన కొనసాగుతోంది.

ఒమన్‌లో భాగమైన దీదామర్ దీవిలో చమురు స్మగ్లింగ్‌కు పాల్పడు తున్న శత్రు నౌకల్ని ధ్వంసం చేశామని ఇరాన్ తెలిపింది. ఇవన్నీ అమెరికా తరలించుకు పోతున్న ముడిచమురు ట్యాంకులే. ఆత్మరక్షణ కోసమంటూ ఇరాన్‌లోని కెషమ్ ద్వీపంపై అమెరికా దళాలు ఇటీవలే దాడులు జరిపాయి. ఈ యుద్ధానికి అనుబంధంగా మొదలైన లెబనాన్, యెమెన్ ఘర్షణలు కూడా యథావిధిగానే ఉన్నాయి. అమెరికా మాదిరే ఇజ్రాయెల్ సైతం లెబనాన్‌తో కుదిరిన ఒడంబడికను ఉల్లంఘిస్తూ నిత్యం దాడులు చేయటంవల్లే ఈ పరిస్థితి తలెత్తింది.

ఎనిమిది నెలల క్రితం ఇరాన్‌తో అనవసర కయ్యానికి దిగిన ట్రంప్ వల్ల ఆర్థిక వ్యవస్థ కనీవినీ ఎరుగని స్థాయిలో కష్టాలు ఎదుర్కొంటున్నది. ఇంధన ధరలు భారీగాపెరగటంతో, ఇతర నిత్యావసరాల ధరలు సైతం ఆకాశాన్నంటాయి. మొన్న ఆగస్టు తర్వాత తొలిసారి బ్రెంట్ ముడి చమురు బ్యారెల్ 90 డాలర్లకు పడిపోయింది. ట్రంప్ తాజా ప్రకటనే ఇందుకు కారణం. కానీ ఇలా అబద్ధాలతో ఎన్నాళ్లు ధరల్ని అదుపు చేయగలుగుతారు? అమెరికా దుందుడుకు చర్యలు, అది తరచు స్వరం మార్చటం వగైరాలన్నీ దశాబ్దాలుగా చూస్తున్న ఇరాన్‌ను ఇలాంటి మాయదారి ప్రకటనలు మోసపుచ్చలేవు.

ఆ దేశ విదేశాంగమంత్రి అబ్బాస్ అరఘూచి చెప్పినట్టు గౌరవప్రదమైన భాష, దౌత్యపరమైన చర్చలు, ఇన్నేళ్లుగా అమలు చేస్తూ వచ్చిన ఆంక్షల ఎత్తివేత, అమెరికా స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తుల విడుదల వంటివి మాత్రమే ఘర్షణలు నిలిచిపోవటానికి దోహదపడతాయి. ఇవన్నీ జరిగిన రెండు రోజుల్లోనే హార్మూజ్‌జలసంధిలో సాధారణ పరిస్థితులేర్పడతాయని కూడా అరఘూచి అన్నారు. ఈ ప్రతిపాదనలపై తన వైఖరేమిటో చెప్పకుండా, లక్ష్యం నెరవేరింది గనుక తదుపరి దాడులుండబోవని ట్రంప్ చెప్పటం ప్రజల్ని వంచించటమే.

రిపబ్లికన్లను జనం తిరస్కరించటానికి ఇరాన్ యుద్ధంతోపాటు ఇతర కారణాలు కూడా ఉన్నాయి. తన రెండో ఏలుబడి మొదలయ్యాక ట్రంప్ దేశంలో సకల వ్యవస్థలనూ నాశనం చేశారు. న్యాయవ్యవస్థను గుప్పెట్లో పెట్టుకోవడానికి ప్రయత్నించారు. జాతి విద్వేషాలను రెచ్చగొట్టారు. వలసదారులపై ఉక్కుపాదం మోపారు. సక్రమంగా దేశంలో ప్రవేశించినవారిని సైతం వేటాడారు. లైంగిక మైనారిటీ లను వేధించారు. అదనపుసుంకాల పేరిట అనేక దేశాలను దూరం చేసుకున్నారు. వీటన్నిటికీ బాధ్యుడు స్టీఫెన్ మిల్లర్. అలాంటి వ్యక్తిని తాజాగా ట్రంప్ పదోన్నతి కల్పించి, వైట్‌హౌస్ సిబ్బంది వ్యవహారాల చీఫ్‌గా నియమించారు.

ఆయనలో పరివర్తన రాలేదనీ, ఇరాన్ యుద్ధం గురించిన ప్రకటన కూడా మోసపూరిత ఎత్తుగడేననీ స్పష్టంగా తెలుస్తుంది. ఈరెండేళ్లూ ఎటూ ఆయన మైనారిటీ అధ్యక్షుడిగానే కాలం వెళ్లదీయాలి. అయినా తనవీటో అస్త్రాన్ని ఎడాపెడా ప్రయోగిస్తారు. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ డెమాక్రాట్లు తమ ఆధిక్యతతో వీలైనమేర అడ్డుకుంటేనే ఈ వైపరీత్యాల తీవ్రతను కాస్తయినా తగ్గించటం సాధ్యమవుతుంది.

## కేజీబీవీ మరియు భవిత కేంద్రాలను సందర్శించిన - డిఐఈసి



**దువ్వూరు,నవంబరు11 ( ప్రజా జ్యోతి )** కేజీబీవీ మరియు భవిత కేంద్రాలను బుధవారం జిల్లా సమ్మిలిత విద్యా కో – ఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య సందర్శించారు.భవిత కేంద్రంలోని పిల్లలకు అందుతున్న అలవెన్సు ల గురించి విచారించారు.అదే విధంగా కేజీబీవీ లో 10వ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినుల అభ్యసన స్థాయి ని గురించి విద్యార్థిలను విచారించారు.మండలంలోని ప్రతి పాఠశాలలో జరుగుచున్న ప్రశాస్త్ స్క్రీనింగ్ గురించి మరియు టీపీడీ కోర్స్ లు సక్రమంగా అమలు అయ్యే విధంగా పర్యవేక్షణ చేయవలసిందిగా మండల విద్యాశాఖాధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రమణయ్య,భాస్కర్ లు,సమగ్ర శిక్ష ఏఎస్ఓ సంజీవ రెడ్డి మరియు ఐఈఆర్పి వీరాస్వామి పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో ఓటు ఎరుగని కుటుంబం ఇది.



**ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ ప్రతినిధి (రాఘవేంద్ర).** దేవనకొండ మండలం నేలతల మరి గ్రామానికి చెందిన టిడిపి కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ కుటుంబం స్థానిక ఎన్నికల్లో ఓటు ఎరుగలేదు. ఈయన భార్య ఈడిగ లక్ష్మి స్థానిక ఎన్నికల్లో నేలతలమరి ఎంపీటీసీగా గెలుపొందారు. ఆయన కుటుంబం 1965 లో ఉత్తమ సర్పంచ్ గా ఉత్తమ అవార్డు తీసుకుంది. మూడుసార్లు సర్పంచ్ గా. ఐదుసార్లు ఎంపీటీసీగా. సహకార సంఘం అధ్యక్షులుగా ప్రజలకు సేవలు అందించారు. టిడిపి మండలం కన్వీనర్‌గా 12 సంవత్సరాలకు పని చేస్తున్నారు.

## ఒకే సమయంలో రెండు రాష్ట్రాల సమ్మిట్‌లు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల మధ్య పారిశ్రామిక , పెట్టుబడుల సాధనలో సరికొత్త పోటీ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు దాదాపు ఒకే సమయంలో మెగా పెట్టుబడుల సదస్సులు నిర్వహిస్తున్నాయి. తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కారు హైదరాబాద్ వేదికగా నవంబర్ 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహిస్తుండగా.. అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ను నిర్వహిస్తోంది. రెండు రాష్ట్రాల సదస్సుల పేర్లు, వేదికలు వేరైనా.. వాటి అంతిమ లక్ష్యం మాత్రం ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలను ఆకర్షించి, వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఒడిసిపట్టడమే.ఒకే సమయంలో రెండు భారీ సమ్మిట్‌లు జరగనుండటంతో సహజంగానే కార్పొరేట్ వర్గాల్లో, మీడియాలో పోలికలు మొదలయ్యాయి. ఏ సమ్మిట్‌కు ఎలాంటి గ్లోబల్ దిగ్గజాలు హాజరవుతున్నారు? ఏ రాష్ట్రానికి ఎన్ని లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదురుతున్నాయి? అన్న విషయాలపై అంచనాలు సాగుతున్నాయి. హైదరాబాద్ సమ్మిట్‌కు అంతర్జాతీయ ప్రతినిధులతో పాటు జాతీయ స్థాయి కార్పొరేట్ నెట్‌వర్క్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానిస్తుండగా.. విశాఖ సదస్సుకు 59 దేశాల ప్రతినిధులు, 15 మంది విదేశీ మంత్రులు, భారత ఉపరాష్ట్రపతి, కేంద్ర వాణిజ్య మంత్రితో పాటు సుమారు 1,250 మందికి పైగా ప్రముఖులను రప్పించేలా ఏపీ ప్రభుత్వం భారీ నెట్‌వర్క్‌ను రంగంలోకి దించింది. పారిశ్రామికవేత్తలు సైతం హైదరాబాద్ నుంచి విశాఖకు, విశాఖ నుంచి హైదరాబాద్‌కు తమ ప్రతినిధులను సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ పరిణామాన్ని కేవలం ఆధిపత్య పోరాటంగా చూడటం కంటే.. ప్రాంతీయ ఆర్థిక వికాసానికి దారితీసే ఆరోగ్యకరమైన పోటీ గా భావించవచ్చు. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను ఐటీ కేంద్రంగా నిలబెట్టినప్పుడు పోటీ లేని వాతావరణం ఉండేది. కానీ ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించే సంకల్పంతో నవ్యాంధ్ర వేగంగా అడుగులు వేస్తుంటే.. దశాబ్దాలుగా ఉన్న మెట్రో నగర అనుకూలతను, ఫ్యూచర్ సిటీ కాన్సెప్ట్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. తెలంగాణ గ్రీన్ ఫీల్డ్ భారత్ ఫ్యూచర్ సిటీ , ఏఐ, ఫార్మా రంగాల్లో పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తుంటే.. ఏపీ తన సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ , సెమికండక్టర్లు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులతో పోటీ పడుతోంది.పోటీ ఎంత బలంగా ఉంటే పెట్టుబడిదారులకు అంత మేలు జరుగుతుందన్నది మార్కెట్ సూత్రం. సింగిల్ విండో అనుమతులు, పారదర్శక పారిశ్రామిక రాయితీలు, మౌలిక వసతుల కల్పనలో ఏ రాష్ట్రం మెరుగైన ఆఫర్లు ఇస్తుందనే అంశాన్ని పరిశ్రమలు బేరీజు వేసుకుంటాయి. గతంలో కేవలం ఒకే నగరానికో లేదా ఒకే ప్రాంతానికో పరిమితమైన పరిశ్రమలు.. ఇప్పుడు హైదరాబాద్‌తో పాటు విశాఖ, అమరావతి, రాయలసీమ వంటి ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా విస్తరించే వెసులుబాటు కలుగుతుంది. రెండు ప్రభుత్వాల విధానాలలో పారదర్శకత పెరగడానికి, పరిపాలనా జాప్యాన్ని నివారించేందుకు ఈ ఆరోగ్యకరమైన పోటీ ఒక శక్తివంతమైన సాధనంగా పనిచేస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఈ పెట్టుబడుల సమరం అంతిమంగా తెలుగు సమాజానికి, ఉపాధి కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువతకే ప్రయోజనం చేకూర్చనుంది.

## కాంగ్రెస్‌కు పరీక్షగా ఉద్యోగుల అసంతృప్తి!

**హైదరాబాద్ :** తెలంగాణలో రెండో వేతన సవరణ సంఘంనివేదిక అమలు ఆలస్యం అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా మరో సవాల్‌గా మారుతోంది. ఇప్పటికే పీఆర్సీ కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు.. ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభావం రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పడే అవకాశాలున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. తెలంగాణలో రెండో పీఆర్సీ ప్రక్రియ ప్రారంభమై మూడేళ్లు దాటుతున్నా.. ఇప్పటివరకు నివేదికపై స్పష్టత రాకపోవడం ఉద్యోగుల్లో ఆందోళనకు కారణమవుతోంది. 2023 అక్టోబర్‌లో రెండో పీఆర్సీని ఏర్పాటు చేయగా.. ఆరు నెలల్లో సిఫార్సులు అందించాల్సి ఉంది. అయితే గడువు దాటినా నివేదిక పెండింగ్‌లోనే ఉండటంతో ఉద్యోగ సంఘాలు పలుమార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి.ఈ ఏడాది మే 2న ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. పీఆర్సీ నివేదికను త్వరగా అందించాలని అధికారుల కమిటీని ఆదేశించినట్లు ప్రకటించారు.

## తెలుగు సాహిత్యంలో సరికొత్త అధ్యాయం..

## తొలి మహిళా సహస్రావధానానికి రంగం సిద్ధం!

**విజయవాడ:** తెలుగు సాహిత్య చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయానికి వీజయవాడ నగరం వేదిక కానుంది. అత్యంత క్లిష్టమైన సాహిత్య ప్రక్రియగా పేరుగాంచిన "సహస్రావధానం"ను తొలిసారిగా ఒక మహిళ నిర్వహించబోతున్నారు. ప్రముఖ అవధాని బులుసు అపర్ణ ఈ చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. డిసెంబరు 10 నుంచి జనవరి 3 వరకు మొత్తం 25 రోజుల పాటు పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఈ అపూర్వ సాహిత్య యజ్ఞం జరగనుంది. మంగళవారం విజయవాడ కేబీఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హిందూ హైస్కూల్స్ కమిటీ జనరల్ కరస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య, కేబీఎన్ కళాశాల కరస్పాండెంట్ టి.శ్రీనివాసు, అవధాని అపర్ణ ఈ వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. డిసెంబరు 10న ప్రముఖ అవధాన బ్రహ్మ మాడుగుల నాగఫణిశర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం 25 రోజుల పాటు వివిధ దశల్లో అవధాన ప్రక్రియ కొనసాగుతుంది. జనవరి 3న జరిగే ముగింపు కార్యక్రమం, ధారణ, విజయోత్సవ సభకు సహస్రావధాని గరికిపాటి నరసింహారావు హాజరుకానుండటం విశేషం. ఈ సందర్భంగా అవధాని బులుసు అపర్ణ మాట్లాడుతూ.. "ఇప్పటివరకు 325కు పైగా అష్టావధానాలు, ఏడు శతావధానాలు, రెండు ద్విశతావధానాలు పూర్తి చేశాను. ఇప్పుడు గురువుల ఆశీస్సులతో సహస్రావధానానికి సిద్ధమయ్యాను. డిసెంబరు 10 నుంచి 22 వరకు సమస్యలు, దత్తపదులు, వర్ణన అంశాలను స్వీకరించి, 23 నుంచి వాటి పూరణలు చేస్తాను. జనవరి 3న 750 పద్యాల ధారణతో పాటు ఆశుపద్యాలు, ఘంటావధానంతో కలిపి వెయ్యి పద్యాలను పూర్తి చేస్తాను" అని వివరించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ కార్యక్రమాన్ని పీఎస్‌సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలుగు సాహితీ లోకంలో ఒక మహిళ ఒంటిచేత్తో సహస్రావధానం చేయడం ఇదే ప్రథమం కావడంతో ఈ కార్యక్రమంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇది తెలుగు భాషాభిమానులకు, సాహిత్య ప్రియులకు ఒక పండుగలా నిలిచిపోతుందని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేశారు.

# మంచిర్యాల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పరిహారం అందించాలి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్




**మంచిర్యాల :**వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు మంచిర్యాల జిల్లాను తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి కొండు బానేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీరు అందక పెట్టుబడులు నష్టపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జిల్లాలో కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేసి బాధిత రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని కోరారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి పంటలకు ఎకరాకు రూ.50 వేలు, కూరగాయలు, ఇతర పంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అంతరాయం కలగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి కొరత నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అన్నారు. పశువులకు మేత కొరత లేకుండా ఉచితంగా లేదా రాయితీపై పశుగ్రాసం సరఫరా చేయాలని కోరారు. గ్రామస్థాయి నుంచి కరువు ఉపశమన చర్యలు ప్రారంభించి గ్రామాల వారీగా పంట నష్టం, తాగునీటి ఎద్దడి, పశుగ్రాస సమస్యలను గుర్తించి బాధితులకు సహాయం అందించాలన్నారు. కరువు కారణంగా ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతుల కోసం ఉపాధి హామీ పనులను విస్తరించి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. రబీ సాగు సాధ్యం కాని ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం కల్పించాలని, నీరు అందుబాటులో ఉన్న బోరుబావుల వినియోగంలో రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువులు, బావులు, భూగర్భ జలాల లభ్యతను బట్టి ఆరుతడి పంటల సాగుకు అవకాశం కల్పించాలన్నారు. కౌలుకు భూములు తీసుకొని సాగు చేసిన వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కూడా పంట నష్టపరిహారం అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర లభించని సందర్భాల్లో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాలు, తాగు, సాగునీటి లభ్యతకు సంబంధించిన సమగ్ర వివరాలను వెల్లడించాలని కోరారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలకు సరఫరా చేస్తున్న నీటిని సమీక్షించి ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కరువు ప్రభావిత పేద కుటుంబాల ఆహార భద్రత కోసం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలన్నారు. జిల్లా పరిధిలో పరిష్కరించగల సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలపై సమగ్ర నివేదికలు పంపించాలని సూచించారు. రైతులకు హామీలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా ఆర్థిక సహాయం అందించాలని, కరువు ప్రభావంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా, గ్రామీణ ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కరువు బాధిత రైతులకు న్యాయం చేయాలని కొండు బానేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇందారపు రాజేష్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరాల ప్రహ్లాద్, ఎలిగేటి భీమేష్, ఎడ్ల బాపు, కమ్మరి చంద్రయ్య, గజ్జల వెంకన్న, కంబాల రాజం, మాడవి దౌలత్ రావు, చెన్నూర్ శంకర్, ఎలగల సంపత్, అశోక్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి

### కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలి

### జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నిరసన

### అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

**మంచిర్యాల :** కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చి, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కోరుతూ బుధవారం హాజీపూర్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బుధవారం వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనలో 1931లోనే కులగణన చేపట్టారని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీ కులగణన చేపట్టకపోవడం బీసీల పట్ల వివక్షకు నిదర్శనమని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ కులగణన చేపడతామని ప్రకటించినప్పటికీ ఆ హామీ కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా బీసీ కులగణన కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని, బీసీ సమాజం చేస్తున్న న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చి కులగణన చేపడితే బీసీల వాస్తవ జనాభా వెల్లడవుతుందని, తద్వారా చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతోపాటు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్లను పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే కేంద్ర పాలకులు వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు. బీసీ కులగణనకు అనుకూలంగా దేశంలోని పది రాష్ట్రాల శాసనసభలు తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించాయని, దేశంలో గుర్తింపు పొందిన 27 రాజకీయ పార్టీలు సైతం బీసీ కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశాయని గుర్తుచేశారు. ఇంతటి విస్తృత మద్దతు ఉన్నప్పటికీ కులగణన చేపట్టకపోవడం బీసీలపై వివక్ష, కుట్రగా భావించాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చి, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం ముందుకు తీసుకెళ్లి, బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని, బీసీ సమాజం ముందు ఆ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దళ్ల చంద్రకాంత్ (ఎం.టెక్), శకపురి భీంసేన్ తదితరులు పాల్గొన్నారు.





# ఆ రెండు పార్టీలు సైలెంట్

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైవాహిక జీవిత పరిణామాలపై అటు అధికార భాగస్వామి తెలుగుదేశం పార్టీ, ఇటు ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తమ శ్రేణులకు కఠిన సంయమన మార్గదర్శకాలను జారీ చేశాయి. నాయకుల వ్యక్తిగత వ్యవహారాలను రాజకీయాల్లోకి లాగవద్దని, ఎలాంటి అనుచిత పోస్టులు పెట్టవద్దని ఆ రెండు పార్టీలు హెచ్చరించాయి. అయితే, క్షేత్రస్థాయిలో ప్రధాన పార్టీలు హుందాతనం ప్రదర్శిస్తుంటే.. జనసేన ముసుగులో ఉన్న కొందరు సోషల్ మీడియా ఔత్సాహికులు, అభిమానులు మాత్రం పరిస్థితిని అనవసరంగా రగిలిస్తూ వివాదాలను పెంచి పోషిస్తున్నారు.జనసేన పార్టీ సోషల్ మీడియా బలానికి, బలహీనతకు ప్రధాన కారణం అందులో అత్యధికులు సాధారణ సినీ అభిమానులే కావడం. వీరిలో చాలామందికి పార్టీ సంస్థాగత నియమావళి, రాజకీయ లక్ష్మణరేఖలపై ఎలాంటి స్పష్టమైన అవగాహన ఉండదు. అధికారిక పార్టీ గొడుగు కింద క్రమశిక్షణతో కాకుండా, వ్యక్తిగత ఖాతాల ద్వారా తాము పవన్ కల్యాణ్‌ను కాపాడుతున్నాం అనే భ్రమలో చేసే పోస్టులు చివరకు పార్టీకే తీవ్ర కీడు చేస్తున్నాయి. స్వయంగా పవన్ కల్యాణ్ పీఆర్వో అధికారికంగా విడాకుల ప్రెస్ నోట్‌ను విడుదల చేసినప్పటికీ.. ఆ విషయాన్ని సైతం టీడీపీ వర్గాలే మీడియాకు లీక్ చేశాయంటూ మిత్రపక్షంపై బురదజల్లే పోస్టులు పెట్టడం వీరి రాజకీయ అపరిపక్వతకు నిదర్శనం. మిత్రధర్మాన్ని విస్మరించి టీడీపీ శ్రేణులను బహిరంగంగా కించపరచడం, ప్రతి చిన్న అంశానికీ ప్రత్యర్థులతో పాటు మిత్రులనూ రెచ్చగొట్టడం వీరి ప్రధాన ధోరణిగా మారింది.ఈ గందరగోళంలో మరో ప్రమాదకరమైన కోణం కూడా దాగి ఉంది. జనసేన అభిమానుల రూపంలో చెలరేగిపోతున్న కొందరు ఖాతాదారులు వాస్తవానికి వైసీపీకి చెందిన కోవర్ట్స్ అన్న అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. టీడీపీ–జనసేన కూటమిని మానసికంగా, రాజకీయంగా చీల్చడమే లక్ష్యంగా పెట్టుకున్న కొందరు కేటుగాళ్లు.. తాము పవన్ భక్తులమని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో టీడీపీ నాయకత్వంపై, చంద్రబాబుపై అత్యంత విషపూరిత ప్రచారం సాగిస్తున్నారు. పవన్ వ్యక్తిగత అంశాన్ని నెపంగా చూపి ఇరు పార్టీల కేడర్ మధ్య చిచ్చుపెట్టేందుకు ఇలాంటి ముసుగు ఖాతాలు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. ఈ కుట్రను గ్రహించలేని అమాయక జనసేన అభిమానులు కూడా ఆ ఉచ్చులో పడి కూటమి సమన్వయాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తుండటం పార్టీ సీనియర్లను ఆందోళనకు గురిచేస్తోంది.జనసేన అధిష్ఠానం, పార్టీ అధికారిక డిజిటల్ వింగ్ తక్షణమే కళ్లు తెరిచి దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అనివార్యత ఏర్పడింది. అసలైన కార్యకర్తలు ఎవరు, విధ్వంసకర ఫ్యాన్స్ ఎవరు, ప్రత్యర్థి పార్టీల నుంచి చొరబడిన కోవర్టులు ఎవరన్నది వడపోసి కఠిన చర్యలు తీసుకోవాలి. అధికారిక వేదికల ద్వారా మిత్రపక్షాలపై తప్పుడు ఆరోపణలు చేసే ఖాతాలను బహిరంగంగా తిరస్కరించాలి. రాజకీయ పరిణతి లేకుండా సోషల్ మీడియాలో రెచ్చిపోతే అంతిమంగా నష్టపోయేది పవన్ కల్యాణ్ ఇమేజ్, కూటమి స్థిరత్వమేనన్న నిజాన్ని అభిమానులకు బోధించాల్సిన బాధ్యత జనసేన అగ్ర నాయకత్వంపై ఉంది. ఈ అనియంత్రిత శక్తులను ఇప్పటికైనా కట్టడి చేయకపోతే.. బయటి శత్రువుల కంటే అనుకూల శత్రువుల వల్లే జనసేనకు ఎక్కువ నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది.

బిజినెస్

## అంతెత్తున ఎగిసి ఆపై దిగి వచ్చి..

## చివరికి లాభాలతోనే ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. చమురు ధరల పతనం, ఆసియా మార్కెట్ల సానుకూల సంకేతాలతో సూచీలు ఉదయం ఉరకలేశాయి. ఆ తర్వాత అమాంతం చతికిలపడ్డాయి. చివరకు కోలుకుని లాభాలతో ముగిశాయి. ఇవాళ్టి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 770 పాయింట్లకుపైగా లాభపడగా, నిఫ్టీ 25,200 మార్క్ పైన ముగిసింది. క్రితం సెషన్ ముగింపు (81,106.65) తో పోలిస్తే ఈ ఉదయం సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల లాభంతో 82,248.68 వద్ద ఉత్సాహంగా ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఒక దశలో 82,520 వద్ద ఎనిమిది నెలల గరిష్ఠస్థాయిని తాకింది. ఈ దశలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఐటీ, రియల్టీ షేర్లలో అమ్మకాలతో కుదేలైన సెన్సెక్స్.. 81,417 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. అంటే గరిష్ఠస్థాయి నుంచి దాదాపు 1000 పాయింట్లు తగ్గింది. చివరి సెషన్‌లో కోలుకున్న సూచీలు మార్కెట్ ముగిసే సమయానికి 772.75 పాయింట్లు పెరిగి 81,879 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 210 పాయింట్ల లాభపడి 25,255 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఎనిమిది పైసలు పెరిగి 93.69 గా స్థిరపడింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు సద్దుమణుగుతాయనే అంచనాలతో ముడిచమురు ధరలు దిగొచ్చాయి.

## ఐపీవోకు 'హిందుస్తాన్ కోకకోలా'..

## 99.75 కోట్ల షేర్ల ఆఫర్




**న్యూఢిల్లీ:** గ్లోబల్ పానీయాల దిగ్గజం కోకకోలా కంపెనీ దేశీ బాట్లింగ్ బిజినెస్ హిందుస్తాన్ కోకకోలా హోల్డింగ్స్(హెచ్‌సీసీహెచ్) పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మా ర్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఐపీవోలో భాగంగా విదేశీ ప్రమోటర్ కంపెనీ హిందుస్తాన్ కోకకోలా ఓవర్‌సీస్ హోల్డింగ్స్ పీటీఈ 99.75 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ చేయనుంది. వెరసి ఐపీవో నిధులు ప్రమోటర్లకు చేరనున్నాయి. దేశీ బాట్లింగ్ విభాగం హిందుస్తాన్ కోకకోలా బెవరేజెస్(హెచ్‌సీసీబీ)ను త్వరలో లిస్ట్ చేయనున్నట్లు మాతృ సంస్థ హెచ్‌సీసీహెచ్ ఈ ఏడాది జూన్‌లో ప్రకటించిన సంగతి తెలిసిందే.

### అతిపెద్ద కంపెనీగా..

ఆదాయంరీత్యా 2025--26లో నాన్‌ఆల్కహాలిక్ రెడీ టు డ్రింక్ పానీయాల విభాగంలో హెచ్‌సీసీహెచ్ దేశీయంగా అతిపెద్ద కంపెనీగా నిలిచినట్లు టీకేసీ నివేదిక పేర్కొంది. దేశీ కోకకోలా వ్యవస్థలో అతిపెద్ద బాట్లర్‌గానూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేసింది. కంపెనీ కోక కోలాకు చెందిన విభిన్న పానీయాల ప్యాకేజింగ్, పంపిణీ, విక్రయాలను చేపడుతోంది. కోకకోలా ఓవర్‌సీస్ ద్వారా హెచ్‌సీసీహెచ్‌లో విదేశీ మాతృ సంస్థ కోకకోలా కంపెనీ 60 శాతం వాటాను కలిగి ఉంది.

# బ్యాటరీ వ్యర్థాల ఎగుమతులపై నిషేధం



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి నిల్వ వ్యవస్థల వినియోగం వేగంగా పెరుగుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ముందస్తు వర్గీకరణ చేయని (అన్‌సార్టెడ్) బ్యాటరీ వ్యర్థాలు, లిథియం-అయాన్ బ్యాటరీ బ్లాక్ మాస్ ఎగుమతులను తక్షణమే నిషేధిస్తూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) అధికారిక ప్రకటన జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది.

### మారిన ఎగుమతి విధానం

గతంలో ఐటీసీ (హెచ్‌ఎస్) కోడ్ కింద ఉన్న ప్రాథమిక సెల్స్, ప్రైమరీ బ్యాటరీలు, ఎలక్ట్రిక్ అక్యుములేటర్లు అలాగే వినియోగించిన బ్యాటరీల వ్యర్థాల ఎగుమతి విధానం 'స్వేచ్ఛ'(ఫ్రీ) జాబితాలో ఉండేది. అయితే, ఎలాంటి సీసం (లెడ్), కాడ్మియం లేదా పాదరసం లేని, వర్గీకరించని బ్యాటరీ స్క్రాప్, లిథియం-అయాన్ బ్యాటరీ బ్లాక్ మాస్‌ను ఇప్పుడు నిషేధిత జాబితాలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనివల్ల దేశీయ ఎగుమతిదారులు ఇకపై ఈ నిర్దిష్ట వ్యర్థాలను విదేశాలకు తరలించడానికి వీలు ఉండదు.

### ఈ నిర్ణయం వెనుక కారణం

లిథియం-అయాన్ బ్యాటరీల రీసైక్లింగ్ ద్వారా లభించే బ్లాక్ మాస్‌లో లిథియం, కోబాల్ట్, నికెల్, మాంగనీస్ వంటి విలువైన ఖనిజాలు ఉంటాయి. సరిగ్గా ఇటువంటి కీలక ఖనిజాల సంపద దేశం దాటిపోకుండా అడ్డుకోవడమే ఈ నిషేధం ప్రధాన ఉద్దేశం. భారత్‌ను గ్రీన్ ఎనర్జీ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఇది పెద్దపీట వేస్తుంది. దేశంలో తయారయ్యే లేదా సేకరించే బ్యాటరీ వ్యర్థాలు ఇక్కడి రీసైక్లింగ్ యూనిట్లకే అందేలా చూడటం ద్వారా సర్క్యులర్ ఎకానమీ విధానాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# వ్యాపారం పెరిగినా లేఆఫ్‌లే..
# 1,000 ఉద్యోగాలపై కోతవేసిన పెప్సీకో




**ఇంటర్నెట్‌డెస్క్:** శీతలపానీయ దిగ్గజ సంస్థ పెప్సీకో తాజాగా 1,000 ఉద్యోగాలను తగ్గించుకోవాలని నిర్ణయించింది. తన ఉత్తర అమెరికా వ్యాపార కార్యకలాపాలను క్రమబద్ధీకరించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు కంపెనీ చెబుతోంది. వాస్తవానికి ఈ సంస్థ ఐరోపా, మధ్య ఆఫ్రికా వ్యాపారం ఈ త్రైమాసికంలో 5.41 బిలియన్ డాలర్లు వృద్ధి చెందినా.. ఈ నిర్ణయం తీసుకొంది. వ్యాపార అభివృద్ధి, ఆపరేషనల్ సామర్థ్యం పెంపొందించడానికి ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. పెప్సీకోలో ఇలియాట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ 2025లో వాటాలు కొనుగోలు చేసిన తర్వాత పునర్‌వ్యవస్థీకరణ వేగవంతమైంది.

### క్వాల్‌కామ్‌లో చర్యలు మొదలు

ఇప్పటికే ఉద్యోగులకు లేఆఫ్‌లు ఉంటాయని అక్టోబర్‌లో ప్రకటించిన క్వాల్‌కామ్ సంస్థ ఆ దిశగా చర్యలు చేపట్టింది. దీంతో ప్రపంచంలోని వివిధ దేశాల్లోని ఆ సంస్థ ఉద్యోగులు ప్రభావితం కానున్నారు. దీనికి సంబంధించి వీడ్కోలు ప్యాకేజీని ప్రకటించింది. మొదట దీనికి అంగీకరించి.. ఎగ్జిట్ పత్రాలపై సంతకం చేసిన ఉద్యోగులు అదనపు మొత్తం అందుకొంటారని వెల్లడించింది. ఇక ప్రకటించిన ప్యాకేజీ ప్రకారం రెండువారాల స్థూల వేతనం, మిగిలిన సర్వీసులో ప్రతి ఏడాదికి రెండు వారాల అదనపు వేతనం, మిగిలిన సర్వీసుకు ముందుగా లెక్కగట్టిన పరిహారం, హెల్త్‌కవరేజీకి ఏకమొత్తంలో చెల్లింపులు వంటి అంశాలున్నాయి. ఈ సారి లేఆఫ్‌ల్లో ఎన్ని ఉద్యోగాలు ప్రభావితం అవుతాయో కచ్చితంగా వెల్లడించలేదు. తొలుత భారత్‌లో 1,000 ఉద్యోగాలపై ప్రభావం పడొచ్చని భావించినా.. ఇప్పుడు ఆ సంఖ్య తక్కువగానే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. క్వాల్‌కామ్‌కు ప్రపంచ వ్యాప్తంగా 52,000 మంది ఉద్యోగులున్నారు.

# 'శ్రేయస్.. నీ వెనక నేనున్నా'..
# పంజాబ్‌కు మారిన తర్వాత హార్దిక్ ఫస్ట్ రియాక్షన్

**ట్రేడ్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌కు మారిన హార్దిక్**

**కెప్టెన్, కోచ్, జట్టు, మొత్తం పంజాబ్‌కు అండగా ఉంటానని వ్యాఖ్య**

**తన ఆల్‌రౌండ్ నైపుణ్యాలతో టీమ్‌కు మద్దతుగా ఉంటానని సంకేతం**

**అతడి స్థానంలో ముంబై ఇండియన్స్‌లో చేరనున్న అర్ష్‌దీప్**




ఐపీఎల్‌లో కీలక ఆటగాళ్ల ట్రేడింగ్ వ్యవహారం క్రికెట్ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ హార్దిక్ పాండ్యా పంజాబ్ కింగ్స్ జట్టులోకి మారనున్న నేపథ్యంలో ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు బలమైన సందేశం పంపించాడు. కెప్టెన్ శ్రేయస్, కోచ్ రికీ పాంటింగ్ సహా పంజాబ్ జట్టు మొత్తానికి తాను అండగా ఉంటానని స్పష్టం చేశాడు. పంజాబ్ జెర్సీతో ఉన్న ఫొటోను కూడా పంచుకున్నాడు. రెండుసార్లు ఐపీఎల్ ఫైనల్‌కు చేరిన పంజాబ్ కింగ్స్‌తో కలిసి పనిచేయడం పట్ల హార్దిక్ ఉత్సాహం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో 'నా కెప్టెన్ శ్రేయస్.. నా కోచ్ రికీ.. నా జట్టు.. పంజాబ్ మొత్తం.. మీ వెనక నేనున్నా' అంటూ పోస్ట్ చేశాడు. తన ఆల్‌రౌండ్ నైపుణ్యాలతో జట్టుకు ఉపయోగపడతాననే సంకేతాలిచ్చాడు. ఐపీఎల్ చరిత్రలోనే కీలకమైన ఆటగాళ్ల మార్పిడిలో భాగంగా పంజాబ్ కింగ్స్‌కు హార్దిక్ వెళ్లనున్నాడు. అతడి స్థానంలో భారత టీ20 బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ముంబై ఇండియన్స్‌లో చేరనున్నాడు. ఈ ట్రేడింగ్‌లో హార్దిక్ పారితోషికం రూ.16.35 కోట్ల నుంచి రూ.18 కోట్లకు పెరగనుంది. అర్ష్‌దీప్ మాత్రం తన ప్రస్తుత రూ.18 కోట్ల పారితోషికంతోనే ముంబై జట్టుకు మారనున్నాడు. హార్దిక్‌కు ముంబై ఇండియన్స్‌తో సుదీర్ఘ అనుబంధం ఉంది. 2015లో ఆ జట్టులో చేరిన అతడు 2015, 2017, 2019, 2020 సీజన్లలో టైటిళ్లు గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఏడు సీజన్ల తర్వాత గుజరాత్ టైటాన్స్‌కు మారి, తొలి సీజన్‌లోనే కెప్టెన్‌గా టైటిల్ అందించాడు. 2023లోనూ ఆ జట్టును ఫైనల్‌కు చేర్చాడు. 2024లో తిరిగి ముంబైకి వచ్చి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. మొత్తం 162 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో హార్దిక్ 2,955 పరుగులు చేయడంతోపాటు 82 వికెట్లు పడగొట్టాడు. అయితే ముంబైతో రెండో విడత మూడేళ్ల ప్రయాణంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. 39 మ్యాచ్‌ల్లో 647 పరుగులు, 29 వికెట్లు సాధించాడు. అతడి కెప్టెన్సీలో ముంబై 2025లో ప్లేఆఫ్స్‌కు చేరగా, 2024, 2026 సీజన్లలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. మరోవైపు అర్ష్‌దీప్ 2019లో పంజాబ్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఆ జట్టు తరఫున 96 మ్యాచ్‌ల్లో 111 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. 2025 సీజన్‌లో 21 వికెట్లు, 2026లో 14 వికెట్లు పడగొట్టాడు. కొత్త బంతితో వికెట్లు తీయడంతోపాటు డెత్ ఓవర్లలోనూ బౌలింగ్ చేయగల సామర్థ్యం అతడికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది.

## మ్యూజియానికి సచిన్ 26 బ్యాట్లు..
## నవంబర్ 16న 'బ్యాటోగ్రఫీ'



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఉపయోగించిన 26 బ్యాట్లను ముంబై క్రికెట్ సంఘానికి (ఎంసీఏ) బహుమతిగా ఇవ్వనున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో చారిత్రక ఘనతలు సాధించేందుకు ఉపయోగించిన బ్యాట్లతో పాటు హెల్మెట్లు, జెర్సీలు, కీలక సందర్భాలకు సంబంధించిన వ్యక్తిగత నోట్లను కూడా ఎంసీఏకు అందించనున్నారు. వీటిని ముంబైలోని శరద్ పవార్ క్రికెట్ మ్యూజియంలో ప్రత్యేక విభాగంలో ప్రదర్శించనున్నారు. 'బ్యాటోగ్రఫీ' పేరుతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రదర్శనను నవంబర్ 16న ప్రారంభించనున్నారు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి 13 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ ప్రదర్శనను ప్రారంభించడం విశేషం. 2013 నవంబర్‌లో ముంబై వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌తో తన 200వ టెస్టు ఆడిన సచిన్.. అదే మ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికారు. సచిన్ క్రికెట్ ప్రయాణాన్ని ఆయన ఉపయోగించిన బ్యాట్ల ద్వారా పరిచయం చేయడమే 'బ్యాటోగ్రఫీ' ఉద్దేశం. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు సాధించిన చారిత్రక ఘనతకు తోడ్పడిన బ్యాట్లు కూడా ఇందులో ఉండనున్నాయి. వాటి వెనుక ఉన్న విశేషాలను తెలుసుకునే అవకాశం అభిమానులకు లభించనుంది. ఈ కార్యక్రమంపై ఎంసీఏ అధ్యక్షుడు అజింక్య నాయక్ మాట్లాడుతూ.. భారత, ప్రపంచ క్రికెట్‌కు సచిన్ అందించిన సేవలు రికార్డులకు మాత్రమే పరిమితం కావని అన్నారు. కోట్లాది మంది అభిమానుల జ్ఞాపకాల్లో ఆయన ప్రయాణం భాగమైందని పేర్కొన్నారు. సచిన్ తన విలువైన జ్ఞాపికలను మ్యూజియానికి అందించడం గౌరవంగా భావిస్తున్నామని, తద్వారా భవిష్యత్ తరాల క్రికెట్ అభిమానులు ఆయన ఘనతలను మరింత దగ్గరగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రత్యేక ప్రదర్శన ద్వారా సచిన్ కెరీర్‌లోని కీలక ఘట్టాలను, వాటితో ముడిపడిన జ్ఞాపకాలను భద్రపరచడంతో పాటు అభిమానులకు వాటిని ప్రత్యక్షంగా చూసే అవకాశం కలగనుంది.

స్పోర్ట్స్

## పురుష క్రికెటర్లతో సమానంగా మమ్మల్నీ గుర్తించండి: పాక్ కెప్టెన్ ఫాతిమా సనా

**పురుషుల క్రికెట్‌తో సమానంగా మహిళల క్రికెట్ కు ఆదరణ దక్కాలన్న ఫాతిమా సనా**

**డబ్ల్యూబీబీఎల్‌లో పెర్త్ స్కార్చర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సనా**


**ఈ లీగ్‌లో ఆడుతున్న రెండో పాకిస్థాన్ మహిళా క్రికెటర్**

**2028 టీ20 వరల్డ్ కప్‌తో పెను మార్పులు ఖాయమన్న ఆశాభావం**

**మెగా టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న పాక్**





పాకిస్థాన్‌లో పురుషుల క్రికెట్‌తో సమానంగా మహిళల క్రికెట్‌కు కూడా గుర్తింపు, ఆదరణ దక్కాలని ఆ దేశ మహిళల జట్టు కెప్టెన్ ఫాతిమా సనా ఆకాంక్షను వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఉమెన్స్ బిగ్ బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్)లో పెర్త్ స్కార్చర్స్ జట్టుకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫాతిమా సనా మాట్లాడుతూ, మహిళల క్రికెట్‌లో సమగ్ర మార్పు రావాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. పాకిస్థాన్‌లో పురుషుల క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నప్పుడు స్టేడియాలు కిక్కిరిసిపోవడం, మీడియా నుంచి విపరీతమైన ప్రచారం లభించడం సర్వసాధారణమని, సరిగ్గా అలాంటి వాతావరణం, ఉత్సాహం మహిళల మ్యాచ్‌లకు కూడా దక్కాలన్నదే తన ప్రధాన లక్ష్యమని ఫాతిమా సనా పేర్కొంది. మైదానంలో మహిళా క్రికెటర్లు సైతం పూర్తి స్థాయిలో శ్రమిస్తున్నారని, వారికి కూడా సమాన స్థాయిలో అభిమానుల మద్దతు అవసరమని ఆమె అభిప్రాయపడింది. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌లో కేవలం 15 బంతుల్లోనే మెరుపు అర్ధశతకం సాధించి ప్రపంచ రికార్డు సృష్టించిన ఫాతిమా సనా, మహిళల బిగ్ బాష్ లీగ్‌లో అడుగుపెట్టిన రెండో పాకిస్థానీ క్రీడాకారిణిగా నిలిచింది. గతంలో 2019లో నిదా దార్ ఈ లీగ్‌లో ఆడగా, మళ్లీ ఇన్నాళ్లకు ఫాతిమాకు ఈ అవకాశం లభించింది. డబ్ల్యూబీబీఎల్ వంటి నాణ్యమైన అంతర్జాతీయ లీగ్‌లలో ఆడటం వల్ల నైపుణ్యాలు మెరుగుపడతాయని, తన అనుభవం భవిష్యత్తులో మరింత మంది పాకిస్థానీ అమ్మాయిలు విదేశీ లీగ్‌లకు ఎంపికయ్యేందుకు మార్గం సుగమం చేస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. మరోవైపు, 2028లో జరగనున్న మహిళల టీ20 ప్రపంచకప్‌కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుండటంపై ఫాతిమా సనా స్పందిస్తూ.. ఈ మెగా ఈవెంట్ దేశంలో మహిళల క్రీడారంగానికి ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుందని చెప్పింది. సొంత గడ్డపై ప్రపంచకప్ నిర్వహించడం ద్వారా స్థానిక బాలికల్లో క్రికెట్ పట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని, మహిళల క్రికెట్‌ను చూసే దృక్పథంలోనూ స్పష్టమైన మార్పు వస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేసింది. క్రీడారంగంలో లింగ సమానత్వం దిశగా అడుగులు పడటానికి ఇలాంటి భారీ టోర్నీలు దోహదపడతాయని ఫాతిమా సనా స్పష్టం చేసింది.



## ఇండోనేషియాలో దూసుకుపోతున్న 'రామాయణం'!

దర్శకుడు నితేష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన పౌరాణిక చిత్రం 'రామాయణం: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' ఇండోనేషియాలో దూసుకుపోతుంది. జకార్తాలో జరిగిన ఈ సినిమా ప్రీమియర్‌కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చారు. సాంప్రదాయ భారతీయ దుస్తులు ధరించి ప్రేక్షకులు థియేటర్ల వద్ద సందడి చేసిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు, థాయ్‌లాండ్‌లోనూ ఈ సినిమా జోరు కొనసాగుతోంది. అక్కడ విడుదలైన ఐదు రోజుల్లోనే రూ. 5.15 కోట్లకు పైగా వసూలు చేసి, ఒక భారతీయ చిత్రానికి సంబంధించి రికార్డు సృష్టించింది. బాక్సాఫీస్ రిపోర్టుల ప్రకారం, థాయ్‌లాండ్‌లో నవంబర్ 5న విడుదలైన ఈ చిత్రం సుమారు ฿550,000 (సుమారు రూ. 5.15 కోట్లు) రాబట్టింది. ఇక నవంబర్ 11న ఇండోనేషియాలోనూ ఈ చిత్రం ఘనంగా విడుదలైంది. జకార్తాలో జరిగిన ఈ ప్రీమియర్ షో సందర్భంగా అభిమానులు రెడ్ కార్పెట్ పై నడుస్తూ, గాజులు కొనుగోలు చేస్తూ, మెహందీ పెట్టుకుంటూ సందడి చేశారు. రాముడు, సీత, లక్ష్మణుడు, రావణాసురుల వేషధారణలో ఉన్న కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహర్షి వాల్మీకి రామాయణం, అద్భుత రామాయణం అలాగే తులసీదాస్ రచించిన రామచరితమానస్ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణాసురుడిగా నటించారు. ఇండోనేషియాలో ప్రాచీన జావానీస్ అనువాదమైన 'ककविन् रामायणं' ద్వారా, అలాగే థాయ్‌లాండ్‌లో 'రామకీయెన్' రూపంలో ఈ ఇతిహాసానికి ఉన్న గాఢమైన సాంప్రదాయ సంబంధాల వల్ల ఇక్కడ ఈ చిత్రానికి విశేషమైన ఆదరణ లభిస్తోంది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం దూసుకుపోతోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 800 కోట్లకు పైగా వసూలు చేసింది. భారతదేశంలో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలైన ఈ చిత్రం, డొమెస్టిక్ మార్కెట్‌లో ఆరు రోజుల్లో రూ. 52.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, ప్రపంచవ్యాప్తంగా మొత్తం రూ. 823.50 కోట్ల మార్క్‌ను దాటింది. నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్, యశ్ యొక్క మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో రవి దూబే లక్ష్మణుడిగా నటించారు. కాగా, ఈ చిత్రంలోని పోస్ట్-క్రెడిట్ సీన్‌తో పాటు, సన్నీ డియోల్ హనుమంతుడిగా పరిచయమయ్యే 'హనుమాన్ చాలీసా' మ్యూజిక్ వీడియోను కూడా చిత్ర యూనిట్ విడుదల చేసింది.

## 'దాదా'లో సింగర్‌గా మారిన బాలయ్య.. 'దాదా ధమాకా'లో నందమూరి నటసింహం స్పెషల్ ట్రీట్!




నందమూరి బాలకృష్ణ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. వరుస విజయాలతో జోరు మీదున్న బాలయ్య.. ఇప్పుడు తన తదుపరి చిత్రం 'దాదా'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 24, 2026న క్రిస్మస్ కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో సినిమా నుంచి విడుదల కానున్న తొలి పాటకు సంబంధించిన ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కేవలం నటించడమే కాకుండా తన గొంతును కూడా వినిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. 'దాదా' సినిమా నుంచి నవంబర్ 13, 2026న తొలి పాట 'దాదా ధమాకా' విడుదల కానుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఈ పాటను ఫుల్ మాస్ ఎనర్జీతో రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ పాటలో బాలకృష్ణ తనదైన స్టైల్‌లో స్టెప్పులు వేయనుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. బాలయ్యతో పాటు బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి కూడా ఈ పాటలో సందడి చేయనున్నారు. నోరా ఫతేహి తన అద్భుతమైన డ్యాన్స్‌తో ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె డ్యాన్స్‌కు బాలయ్య మాస్ గ్రేస్ తోడైతే అభిమానులకు పండగే అని చెప్పాలి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న పాట ఎలా ఉండబోతోందనే ఆసక్తి ఇప్పుడు అందరిలోనూ నెలకొంది. నవంబర్ 13న విడుదల కానున్న ఈ సాంగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచే అవకాశం ఉంది. ఇక ఈ పాటకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. బాలకృష్ణ స్వయంగా కొన్ని లైన్స్ పాడారట. సాధారణంగా తనదైన నటన, డైలాగ్ డెలివరీ, మాస్ యాక్షన్‌తో ప్రేక్షకులను అలరించే బాలయ్య.. ఈసారి గాయకుడిగానూ అభిమానులను సర్‌ప్రైజ్ చేయబోతున్నారు. సినిమాలోని పాట కోసం ఆయన కొన్ని పంక్తులు ఆలపించగా, అవుట్‌పుట్ విషయంలో చిత్రబృందం సంతోషంగా ఉన్నట్లు సమాచారం.దీంతో బాలకృష్ణ గొంతులో వచ్చే ఆ ప్రత్యేకమైన లైన్స్ వినేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలోనూ పలువురు స్టార్ హీరోలు తమ సినిమాల్లో పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు బాలయ్య కూడా 'దాదా' కోసం తన గొంతును వినిపించనుండటం ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణగా మారనుంది. ముఖ్యంగా 'దాదా ధమాకా' పాటలో బాలయ్య పాడిన లైన్స్‌ను హైలైట్ చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పాట విడుదలైన తర్వాత ఈ అంశం అభిమానుల్లో మరింత చర్చనీయాంశమయ్యే అవకాశం ఉంది. !




## పాన్ ఇండియా హీరోగా శ్రీకాంత్ తనయుడు.. షూటింగ్ ప్రారంభం



పెళ్లిసందడి, ఛాంపియన్ మూవీస్‌తో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీకాంత్ తనయుడు రోషన్ మేకా. తాజాగా మరో మూవీకి సిద్ధమయ్యారు. రోషన్ హీరోగా భారీ సూపర్ హీరో అడ్వెంచరస్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌పై పాన్ ఇండియాస్థాయిలో అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించనున్నారు. తాజాగా ఈ భారీ అడ్వెంచరస్ మూవీ పూజా కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు శ్రీకాంత్ హాజరై ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టారు. ఈ చిత్రంలో రేఖా పాండే, వినయ్ రాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభం కానుంది.

## మెగాస్టార్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. సైలెంట్‌గా పనులు పూర్తి చేస్తున్న వశిష్ఠ!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' గురించి గత కొంతకాలంగా రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. బింబిసార ఫేమ్ వశిష్ఠ మల్లిడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై మొదట్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే షూటింగ్, గ్రాఫిక్స్, ఇతర నిర్మాణానంతర కార్యక్రమాల కారణంగా సినిమా విడుదల ఆలస్యమవుతూ వస్తోంది. ఇప్పటివరకు విడుదల తేదీపై స్పష్టత లేకపోవడంతో మెగా అభిమానుల్లో కొంత నిరాశ నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. చిత్రంలో నటిస్తున్న నటుడు ప్రవీణ్ కుమార్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ ఫొటోతో 'విశ్వంభర' పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో వెల్లడైంది. 'విశ్వంభర' సినిమా పరిస్థితి ఏమిటి? షూటింగ్ పూర్తయిందా? పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఎక్కడి వరకు వచ్చాయి? అనే సందేహాలు చాలాకాలంగా అభిమానులను వెంటాడుతున్నాయి. ఈ ప్రశ్నలకు సమాధానమిచ్చేలా నటుడు ప్రవీణ్ కుమార్ తాజాగా డబ్బింగ్ సెషన్‌కు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. దీంతో ఆయన ఈ సినిమాలో భాగమనే విషయం మరోసారి స్పష్టమైంది. అంతేకాకుండా సినిమా నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఎలాంటి హడావుడి లేకుండా చిత్రబృందం సైలెంట్‌గా పనులు పూర్తి చేస్తున్నట్లు ఈ పరిణామం సూచిస్తోంది. ముఖ్యంగా డబ్బింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయనే విషయం అభిమానులకు కొంత ఊరటనిచ్చింది. అయితే సినిమా విడుదల తేదీపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా అందాల తార త్రిష కృష్ణన్ నటిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన సినిమాలు ప్రేక్షకులను అలరించడంతో 'విశ్వంభర'లో వీరి జంట ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్, ఆశికా రంగనాథ్, రమ్య పసుపులేటి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. విభిన్నమైన పాత్రలు, భారీ తారాగణంతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. 'బింబిసార' సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వశిష్ఠ మల్లిడి.. ఇప్పుడు చిరంజీవితో 'విశ్వంభర' వంటి భారీ సోషియో ఫాంటసీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా అద్భుతమైన ప్రపంచం, మాయాజాలం, ఫాంటసీ అంశాలు, భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఆ ఆలోచనలు ఒత్తిడి పెంచాయి: మౌళి తనూజ్ ప్రశాంత్



"నా తొలి చిత్రం 'లిటిల్ హార్ట్స్' మంచి విజయం సాధించింది. కానీ ఆ విజయం నాలో ఒత్తిడి పెంచింది. ఆ సినిమా విజయం తర్వాత నేను చాలా కథలు విన్నాను. అయితే సరైన కథలనే ఎంచుకుంటున్నానా? నా జడ్జ్‌మెంట్ కరెక్టేనా? అనే ఆలోచనలు నాలో ఒత్తిడి పెంచాయి. అయితే నాకు కొత్త కథలు చెబుతూనే, ఎంటర్‌టైనింగ్ సినిమాలు చేయాలని ఉంది" అని మౌళి తనూజ్ ప్రశాంత్ అన్నారు. మౌళి తనూజ్ ప్రశాంత్, సుష్మితా శెట్టి హీరో హీరోయిన్లుగా నటించిన క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ సినిమా 'డీఎన్‌కే'. శ్రీను కంబాల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మౌళి తనూజ్ మాట్లాడుతూ-- "ఈజీ మనీకి అలవాటు పడ్డ ఓ కుర్రాడు గ్యాంబ్లింగ్ చేస్తే డబ్బులు వస్తాయని ఆ మార్గాన్ని ఎంచుకుంటాడు. కానీ అతను తీసుకునే నిర్ణయాల వల్ల అప్పుల్లో కూరుకుపోతాడు. ఆ అప్పుల నుంచి బయటపడటానికి ఒక దొంగతనం చేస్తాడు. ఆ తర్వాత ఆ కుర్రాడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది? ఆ కష్టాల నుంచి ఎలా బయటపడ్డాడు? అన్నదే ఈ సినిమా కథ. కథలో క్రైమ్ ఎలిమెంట్ ఉన్నప్పటికీ మంచి ఫన్ కూడా ఉంది. సెకండాఫ్‌లో ఒక సర్‌ప్రైజింగ్ సాంగ్ కూడా ఉంటుంది. సింజిత్ మంచి మ్యూ జిక్ ఇచ్చాడు. ఇక సెన్సార్ వాళ్లు అభ్యంతరం చెప్పడంతో మా సినిమా టైటిల్‌ను 'డీఎన్‌కే'గా మార్చాం. నాకు దర్శకత్వంపై ఆసక్తి ఉంది. కానీ ఇది పెద్ద బాధ్యత కాబట్టి కాస్త సమయం పడుతుంది" అని అన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,